# సీమ వార్త
తెలుగు దినపత్రిక

అనంతపురం జిల్లా/ సత్యసాయి (పుట్టపర్తి) జిల్లా

పేజీలు : 4 శుక్రవారం 13 మార్చి 2026


## అనూష కు అరుదైన గౌరవం.... ఉగాది నేషనల్ అవార్డు.

**....స్వచ్ఛంద సేవలకు జాతీయ స్థాయి గుర్తింపు**
**అనుషకు 'జాతీయ ఉగాది పురస్కారం--2026'.**

రాయదుర్గం మార్చి 12 సీమ వార్త.



అనంతపురం జిల్లా రాయదుర్గం పట్టణానికి చెందిన శ్రీరామ్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు అనుష మరో ప్రతిష్టాత్మక గౌరవాన్ని అందుకుని పట్టణానికి గర్వకారణంగా నిలిచారు. సమాజ సేవలో ఆమె చేస్తున్న విశిష్ట సేవలను గుర్తిస్తూ 'జాతీయ ఉగాది పురస్కారం--2026' అవార్డుకు ఆమె ఎంపిక కావడం విశేషంగా నిలిచింది.ఈ ప్రతిష్టాత్మక అవార్డును ఎం.వీ. రావ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో, సంస్థ నేత ముప్వవరపు లీలా మోహన్ కృష్ణ గారి చేతుల మీదుగా ఘనంగా ప్రదానం చేయనున్నారు.పేదలు, అనాధలు, విద్యార్థులు, వృద్ధుల సంక్షేమం కోసం అనుష గారు గత కొన్నేళ్లుగా నిరంతరం స్వచ్ఛంద సేవలు అందిస్తూ సమాజంలో ప్రత్యేక గుర్తింపు పొందారు. విద్యార్థులకు విద్యా సహాయం, పేదలకు అవసరమైన సాయాలు, సేవా కార్యక్రమాల ద్వారా సమాజానికి అండగా నిలుస్తూ ఆమె ఆదర్శంగా నిలుస్తున్నారు..ఈ సందర్భంగా అనుష మాట్లాడుతూ, "మేము చేస్తున్న సేవలను గుర్తించి జాతీయ స్థాయిలో ఈ అవార్డుకు ఎంపిక చేయడం ఎంతో ఆనందంగా ఉంది. ఈ గుర్తింపు మాకు మరింత ఉత్సాహాన్ని ఇచ్చి, భవిష్యత్తులో సేవా కార్యక్రమాలను ఇంకా విస్తరించేందుకు ప్రేరణగా నిలుస్తుంది" అని తెలిపారు.

అనుష ఈ గౌరవం పొందడం పట్ల పట్టణంలోని పలువురు సామాజిక కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, సేవా సంస్థల ప్రతినిధులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.



# వెయ్యి కొట్టు సిలిండర్ పట్టు!



**కాసులు కురిపిస్తున్న... గ్యాస్ బండ.. పల్లె జనం పరేషాన్. మొదలైన దోపిడీ.**

**వంట గ్యాస్ కి పెరిగిన డిమాండ్....అవసరం లేకున్నా కొంటున్న వినియోగదారులు.**

**బ్లాక్ మార్కెట్లో కొంటున్న లబ్దిదారులు**

**ఇరాన్ యుద్ధం ముసుగు చూపి దోచుకుంటున్న గ్యాస్ అమ్మకం దారులు.**

**గ్యాస్ సరఫరా చేసే వాళ్ళ దినసరి ఆదాయం రూ.5 వేలు**

అనంతపురం, మార్చి 12 ( సీమ వార్త):

అవకాశం కోసం ఎదురుచూసే వ్యాపారులు ఏ మాత్రం అవకాశం ఉన్నా వినియోగదారులను వీలైనంత పెద్ద మొత్తంలో దోచుకోవడం రివాజుగా మారింది. ఇటీవల కేంద్రం బడ్జెట్ సవరణలు తీరుచూసి ప్రభుత్వం పన్నులు పెంచకముందే సిగరెట్, పొగాకు ఉత్పత్తుల ధరలు అమాంతం పెంచేశారు.ఖచ్చితంగా వీటి ధరలు పెరుగుతుందని భావించి ఫిబ్రవరి నెలలో స్టాక్ ను దాచి ధరలు పెంచి విచిత్రంగా దోపిడీ చేశారు. ఇలాంటి దోపిడే ప్రస్తుతం వంటగ్యాస్ విషయంలో జోరందుకుంది. ఇరాన్ యుద్ధం కారణంగా కేంద్రం ధరలు పెంచింది లేదు..పెరుగుతుందని హెచ్చరించింది లేదు.అదే విధంగా గ్యాస్ వినియోగానికి అనువుగా సరఫరా చేయలేమని కూడా ప్రభుత్వం ప్రకటించలేదు.రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సైతం వినియోగదారుడు బుక్ చేసుకున్న రెండు రోజుల్లో ఇంటి వద్దకే సిలెండర్ అందచేయడం జరుగుతుందని తెలిపారు.అంతేగాక ప్రస్తుతానికి గోదాములలో గ్యాస్ కొరత లేదని, వినియోగదారులు అవసరానికి సరిపడా గ్యాస్ ఉందని స్వయాన ముఖ్యమంత్రి ప్రకటించినా ఎక్కడా దోపిడే ఆగడం లేదు. కృత్రిమ కొరత సృష్టించి వ్యాపారులు అధిక ధరలకు గ్యాస్ అమ్ముకుంటున్నారు.కొందరు అవసరానికి మించి మరో భర్తీ సిలెండర్ ఉన్న వారు ఏకంగా రూ.1500 కి అమ్మకం చేస్తున్నారు.ఇదిలా ఉండగా చట్టబద్ధంగా ఆన్లైన్ లో బుక్ చేసుకున్న వారికి కూడా సరఫరా దారులు అధిక సొమ్మును వసూలు చేస్తున్నారు.వాస్తవానికి సిలెండర్ ధర మొన్నటి వరకు రూ.1919 ఉండగా సరఫరా చేస్తున్న - మిగతా3లో



# జిల్లా కోసం.....కమిట్మెంట్... కన్విన్స్.. కో ఆపరేట్..!!

**.....జిల్లాలను ప్రమోట్ చేయండి... పెట్టుబడులను ఆకర్షించండిలి**

**.....స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో కలెక్టర్లకు ర్యాంకింగులిస్తాం.**

**.... హిందూపురంలో... ఎలక్ట్రానిక్ సిటీ ఏర్పాటు పై ముఖ్యమంత్రి ప్రకటన.**

**.....పెట్టుబడులను రాబట్టేందుకు కలెక్టర్లకు 3జ ఫార్ములను నిర్దేశించిన ముఖ్యమంత్రి**





పుట్టపర్తి డెస్క్ మార్చి 12 సీమ వార్త.

శ్రీ సత్య సాయి జిల్లా అభివృద్ధి కోసం కమిట్మెంట్ గా పెట్టుబడుల రాకకై కన్విన్స్ చేస్తూ పెట్టుబడిదారులకు సహకరిస్తూ కలెక్టర్లు పనిచేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ కు సూచించారు. అమరావతిలో క్రియేటీవ్ సిటీ, హిందూపూర్‌లో ఎలక్ట్రానిక్ సిటీ ఏర్పాటుపై సీఎం చంద్రబాబు ప్రకటన. 6వ జిల్లా కలెక్టర్ల సమావేశంలో పెట్టుబడులు, టూరిజం శాఖలపై సీఎం సమీక్ష నిర్వహించారు. పెట్టుబడులు రాబట్టడం ఆయా - మిగతా3లో

# హార్టికల్చర్ హబ్ తో...సీమ వైపు ప్రపంచం దృష్టి..!!

**.....ప్రపంచం మొత్తం రాయలసీమ వైపు చూసేలా హార్టికల్చర్ హబ్ ఉంటుంది**

**....ఇది రాయలసీమపై ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఉన్న ప్రేమ**

**.....సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ సందర్భంగా అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి**

**....35 మందికి రూ.30లక్షల92వేల రూపాయల చెక్కులు పంపిణీ**



అనంతపురం, మార్చి 12;సీమ వార్త

ప్రపంచం మొత్తం రాయలసీమ వైపు చూసే విధంగా గ్లోబల్ హార్టికల్చర్ హబ్ గా మార్చబోతున్నారని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. అర్బన్ టీడీపీ కార్యాలయంలో ఆయన సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. 26వ విడుతలో భాగంగా మొత్తం 35 మందికి 30 లక్షల 92వేల రూపాయలు విలువచేసే చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ టీడీపీ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు సీఎంతో పాటు ఎమ్మెల్యేకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ ఇప్పటివరకు అర్బన్ నియోజకవర్గంలోనే ఐదున్నర కోట్ల రూపాయలు సీఎంఆర్ఎఫ్ ద్వారా సాయం - మిగతా3లో



సీమ వార్త
తెలుగు దినపత్రిక

# మాతా శిశు మరణాలను నియంత్రించాలి.

**పుట్టపర్తి మార్చి 12 సీమ వార్త:** జిల్లావ్యాప్తంగా "ఏ తల్లి శిశువుకు జన్మనిస్తూ మరణించకూడదని ఏ శిశువు జన్మిస్తూ మరణానికి గురి కాకూడదని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఫైరోజా బేగం పేర్కొన్నారు. శ్రీ సత్య సాయి జిల్లా వ్యాప్తంగా ఫిబ్రవరి నెలలో సంభవించిన రెండు మాతృ మరణాలు, తొమ్మిది శిశు మరణాల పై సత్యసాయి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి అధ్యక్షతన కమిటీ సమీక్ష సమావేశం గురువారం నిర్వహించారు. పెనుగొండ ప్రభుత్వ ఆసుపత్రి నుంచి హాజరైనటువంటి స్త్రీ వైద్య నిపుణురాలు డాక్టర్ నేహ తబస్సుమ్ రెండు మాతృ మరణాలకు గల కారణాలను ఆరా తీశారు. గర్భవతిగా ఉన్నప్పుడు సంభవించినటువంటి అనారోగ్య సమస్యలు ఏమైనా నివారించలేనివే నని ఆరా తీశారు . ఈ రెండు మాతృ మరణాలు వివిధ సమస్యల వల్ల నివారించలేనివని పరిస్థితుల్లో సంభవించిన మరణాలేనని కమిటీ తీర్మానించింది. హిందూపురం జిల్లా ఆస్పత్రి నుంచి వచ్చిన పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ వెంకటేశ్వర్లు , కమిటీ ఆధ్వర్యంలో ఫిబ్రవరి నెలలో సంబంధించినటువంటి తొమ్మిది శిశు మరణాలపై సమీక్ష నిర్వహించారు.

జిల్లాలోని వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని గ్రామాలలో సంభవించినటువంటి తొమ్మిది శిశు మరణాలలో ఎక్కువ భాగం నివారించి ఉండవచ్చునని

కానీ జన్మించిన తర్వాత ఉత్పన్నమైన వివిధ రకాల రుగ్మతల వలన శిశువులో మరణించడం బాధాకరమే నని ఆ తల్లిదండ్రుల కడుపు కోత ఎవరు కూడా తీర్చ లేనిరని ముందు జిల్లాలో మాతృ, శిశు మరణాలు జరగకుండా చూడవలసిన బాధ్యత వైద్యాధికారులు పర్యవేక్షకులు ఆరోగ్య ఆశా కార్యకర్తలు అవసరమైన సమయంలో సమయస్ఫూర్తితో వ్యవహరించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సూచించారు. కార్యక్రమంలో డిపిఎమ్ఓ నాగేంద్ర నాయక్, డి పి హెచ్ ఎన్ ఓ వీరమ్మ, సిహెచ్ఓ వన్నప్ప , సంబంధిత ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు ఆరోగ్య ,అంగన్వాడి, పర్యవేక్షకులు ,కార్యకర్తలు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు .



# సమాజ సేవకై... యూత్ రెడ్ క్రాస్ సొసైటీ యూనిట్.

**.... గోరంట్లలో ప్రారంభించిన జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ ఉపాధ్యక్షులు భక్తవస్థలం.**


**గోరంట్ల మార్చి 12 సీమ వార్త.:** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ శ్రీ సత్యసాయి జిల్లా శాఖకు అనుబంధంగా యూత్ రెడ్ క్రాస్ యూనిట్ ను స్థానిక శ్రీ కృష్ణదేవరాయ జూనియర్ కళాశాల మరియు ఎస్.పి.వి.ఎం డిగ్రీ కళాశాలల్లో కళాశాల ప్రిన్సిపాల్ మరియు సత్య సాయి జిల్లా రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ శ్రీ భక్తవత్సలం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన యువతను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఒక్క యువకుడు యూత్ రెడ్ క్రాస్‌లో సభ్యత్వం పొందుతూ సమాజానికి తమ వంతు సేవలను అందించాలని పిలుపునిచ్చారు. యూత్ రెడ్ క్రాస్ యొక్క ఉద్దేశ్యం "వె సర్వ్ మేము సేవ చేయడానికి సిద్ధంగా ఉన్నాం" అనే భావనతో పనిచేయడమని తెలిపారు. యూత్ రెడ్ క్రాస్ యొక్క ముఖ్య లక్ష్యాలు ఆరోగ్య భావం సేవా భావం స్నేహ భావం అని వివరించారు. ఈ కళాశాలలో ఏర్పడిన యూత్ రెడ్ క్రాస్ యూనిట్ ద్వారా భవిష్యత్తులో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. విద్యార్థులు చదువుతో పాటు సమాజానికి తమ వంతు సహాయం చేయడం అలవర్చుకోవాలని సూచించారు. ఇప్పటికే ఈ కళాశాల విద్యార్థులు అత్యవసర పరిస్థితుల్లో రక్తదానం చేయడానికి ముందుకు వస్తున్నారని, ముఖ్యంగా ప్రమాదాల్లో గాయపడిన వారికి, గర్భవతులకు మరియు తలసీమియా బాధితులకు సహాయం చేయడానికి బ్లడ్ సెంటర్లలో రక్తదానం చేస్తున్నారని పేర్కొన్నారు. యువత చెడు వ్యసనాలు, మత్తు పదార్థాలకు దూరంగా ఉండి ఆరోగ్యవంతమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని, సమాజ సేవలో చురుకుగా పాల్గొని నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాలల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని యూత్ రెడ్ క్రాస్ సభ్యులుగా నమోదు అయ్యారు. కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు మరియు రెడ్ క్రాస్ సభ్యులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



# ఘనంగా వైకాపా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**అమరాపురం మార్చి 12 సీమవార్త:** మండల కేంద్రమైన అమరాపురంలోని వైయస్సార్ విగ్రహం దగ్గర 16వ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మండల వైకాపా నాయకులు కార్యకర్తలు గురువారం ఘనంగా నిర్వహించారు. వైకాపా మండల కన్వీనర్ త్రిలోక్నాథ్, అమరాపురం ఎంపీపీ ఈరన్నల అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. మండల అధ్యక్షులు త్రిలోకనాథ్ మాట్లాడుతూ గత 15 ఏళ్లుగా, అధికారం ఉన్నా, లేకున్నా, ప్రజల పక్షంలో పోరాటం కొనసాగిస్తూ, రాష్ట్ర అభివృద్ధి కోసం జగన్మోహన్ రెడ్డి కృషి చేసినట్లు ఆయన పేర్కొన్నారు. సూపర్ సిక్స్ పథకాలు పేరిట అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఆర్భాటాల తప్ప అభివృద్ధి శూన్యమన్నారు. ప్రజల పక్షాన నిలబడి ప్రజల కోసం వైకాపా ఎప్పుడు పనిచేస్తుందని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు. అనంతరం వైకాపా ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జరుపుకున్నారు.

ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షులు ఈరన్న, జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శిఎ. నారాయణప్ప, మండల ప్రధాన కార్యదర్శి హేమావతి మాజీ ఆలయ కమిటీ చైర్మన్ మంజునాథ్, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు శివకుమార్ సర్పంచులు గోవిందప్ప సదానంద గౌడ్ ఎంపీటీసీలు నారాయణ,మాజీ కార్పొరేషన్ డైరెక్టర్ వీరక్యాతరాయప్ప, మాజీ సర్పంచ్ లు పేలుబండ ప్రసాద్, అమరాపురం జోగేంద్ర, వార్డ్ మెంబర్ పేలుబండ యువ నాయకుడు మల్లికార్జున, ఊదుగురు తిప్పేస్వామి, యువ నాయకులు అమరాపురం మల్లికార్జున, ఆలదపల్లి యోగేష్, పేలుబండ మాజీ డీలర్ వెంకటేష్, సిద్దేశ్ ,నాగేంద్రబాబు, డివిజన్ ఐటీవింగ్ ఉపాధ్యక్షుడు గొల్లమారనల్లి రంగనాథ్, పంచాయతీ కన్వీనర్లు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఎన్పి కుంటలో ఘనంగా వైఎస్ఆర్సిపి పార్టీ ఆవిర్భావ దినోత్సవం.......

**నంబులపూలకుంట: 12 (సీమ వార్త):** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడంలో వైఎస్ఆర్సిపి మండల నాయకులు, కార్యకర్తలు ఏకమై రానున్న ఎన్నికల్లో గెలుపు బాటలు వేసేందుకు సిద్ధం కావాలని ఎన్ పి కుంట మండల కన్వీనర్ రంగారెడ్డి, ఆదినారాయణ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎన్. పి.కుంట మండల కేంద్రంలోని డాక్టర్ మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద గురువారం వైఎస్ఆర్సిపి పార్టీ 16వ వసంతం కావడంతో మండల వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు కేక్ కోసి సంబరాలు జరుపుకున్నారు. పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్క కార్యకర్త శ్రమించాలని మండల కన్వీనర్, మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డివైయస్సార్ పార్టీ ప్రవేశపెట్టినప్పటి నుంచి ప్రజలకు అమలు చేసిన పథకాలగురించి వీటితోపాటు విషయాలు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



## వైసీపీ నేత గంగాధర్ యాదవ్ ఇంట వేడుకల్లో... బూదిలి దేశాయ్ ఫ్యామిలీ.

**గోరంట్ల మార్చి 12 సీమ వార్త.:** గోరంట్ల మండలం పులగుర్లపల్లి కి చెందిన గంగాధర్ యాదవ్ కుమార్త శ్రీమంతం కార్యక్రమంలో పాల్గొన వైఎస్సార్సీపీ సీనియర్ నాయకుడు బూదిలి నాగిరెడ్డి గారు మరియూ వైస్సార్సీపీ యువ నాయకులు బూదిలి రాజశేఖర్ రెడ్డి.కాగానపల్లి దివాకర్ రెడ్డి, పులగూర్లపల్లి నరసింహారెడ్డి, రెడ్డిచెరువుపల్లి ఆదినారాయణరెడ్డి, అశ్వర్థరెడ్డి పాల్గొన్నారు.



## మహిళల భద్రతకు శక్తి యాప్ భరోసా

**పుట్టపర్తి మార్చి 12 సీమ వార్త.:** శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లాలో శక్తి టీం బృందాలు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిచాయి మహిళలు, బాలికల భద్రతే ప్రధాన లక్ష్యంగా శక్తి టీం బృందాలు గ్రామాలు, పట్టణాల్లో అవగాహన కల్పిస్తున్నాయి. ఇందులో భాగంగా గురువారం , శక్తి టీం బృందాలు, పోలీసుల ఆధ్వర్యంలో విద్యార్థినిలు, మహిళలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాయి. ఈ సందర్భంగా శక్తి టీమ్స్ సిబ్బంది ధర్మదేవ్ మాట్లాడుతూ 'శక్తి' యాప్ మహిళలు, బాలికల రక్షణకు ఆపద సమయంలో ఎంతో ఉపయోగపడే యాప్ అని తెలిపారు. ప్రతి మహిళ తప్పనిసరిగా శక్తి యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని వినియోగించుకోవాలని సూచించారు.



శక్తి యాప్ ద్వారా అత్యవసర పరిస్థితుల్లో తక్షణమే పోలీసు సహాయం పొందవచ్చని, లైవ్ లోకేషన్ షేర్ అవుతుందని, వేగంగా స్పందన లభిస్తుందని వివరించారు. శక్తి యాప్ అవసరం, వినియోగ విధానం గురించి ప్రత్యక్షంగా డెమో ద్వారా తెలియజేశారు.

అదేవిధంగా మహిళలు, చిన్నారులపై జరిగే నేరాలు, పోక్సో కేసులు, సైబర్ మోసాలపై వెంటనే సంబంధిత నంబర్లకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

డయల్ 100 / 112,
చైల్డ్ లైన్ 1098,
గృహ హింస 181,
మహిళల వేధింపులు 1091,
సైబర్ మోసాలు 1930,

సైబర్ మిత్ర వంటి సేవలను సద్వినియోగం చేసుకోవాలని అవగాహన కల్పించారు.

ప్రజల భద్రతే పోలీస్ శాఖ ముఖ్య ఉద్దేశమని, మహిళలు భయపడకుండా తమ సమస్యలను వెంటనే పోలీసులకు తెలియజేయాలని జిల్లా ఎస్పీ సూచించారు. శక్తి టీం బృందాలు జిల్లాలో నిరంతరం అవగాహన కార్యక్రమాలు కొనసాగిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో శక్తి టీం సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయ ఉపకార వేతనానికి విద్యార్థి తనుష్ కుమార్ ఎంపిక

**లేపాక్షి సీమ వార్త:** లేపాక్షి మండలం కొండూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న కే. తనుష్ కుమార్ "నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్" నకు ఎంపికయ్యారు. విద్యార్థి ఎంపికపై ప్రధానోపాధ్యాయులు శేషగిరి బాబు హర్షం వ్యక్తం చేస్తూ.. అభినందించారు. ఈ ఎంపికకు కారణమైన ఉపాధ్యాయులు హితేంద్రనాథ్, ఆనంద్ రెడ్డి లను కూడా అభినందించారు. కొండూరు ఉన్నత పాఠశాలలో క్రీడలు,చదువుకు సమ ప్రాధాన్యత ఇస్తూ విద్యార్థులను జిల్లా,రాష్ట్ర, జాతీయ స్థాయిలో ఎంపిక కావడానికి ఉపాధ్యా యుల విశేషంగా కృషి చేస్తున్నారన్నారు. ఈ విద్యార్థికి ప్రతి సంవ త్సరం రూ. 12 వేలు స్కాలర్షిప్ అందు తుంది. ఈ ఎంపిక పట్ల పాఠశాల బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.



## ఘనంగా వైఎస్ఆర్సిపి పార్టీ ఆవిర్భావ దినోత్సవం





**లేపాక్షి సీమా వార్త :** హిందూపురం నియోజకవర్గం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త దీపికా వేణు రెడ్డి సూచన మేరకు గురువారం వైఎస్ఆర్సిపి పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలను లేపాక్షిలో వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ సయ్యద్ నిసార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిం చారు. సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పాలన హయంలో రాష్ట్రంలో సువర్ణ యుగం నడిచిందని కొనియాడారు. ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు వర్తింప ఘనత జగన్మోహన్ రెడ్డికి సాధ్యమైంది అన్నారు. మళ్లీ రాష్ట్రంలో వైయస్సా ర్సీపి ప్రభంజనం ఖాయమని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో హిందూపురం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త దీపికా వేణు రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించు కుందా మని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయి నాయకుల తోపాటు ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభి మానులు పాల్గొన్న వారిలో ఉన్నారు.

## ప్రజల కోసమే వైసిపి పుట్టింది.

**.....గోరంట్లలో వైసీపీ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహణ.**

**.... జెండా ఎగరవేసిన మాజీమంత్రి భర్త, సీనియర్ నాయకులు చరణ్ రెడ్డి.**

**గోరంట్ల మార్చి 12 సీమ వార్త:** గోరంట్ల మండలంలోని గుమ్మయ్య గారిపల్లి గ్రామంలో గురువారం వైసీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమం ప్రారంభంలో నాయకులు, కార్యకర్తలు కలిసి దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాజీ మంత్రి ఉషశ్రీ చరణ్ భర్త చరణ్ రెడ్డి పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రజల కోసం పుట్టిన పార్టీ అని, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాటం చేస్తుందని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వ కాలంలో రైతులు, మహిళలు, విద్యార్థులు సహా అన్ని వర్గాల ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందించామని పేర్కొన్నారు. పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ మండల కన్వీనర్ వెంకటేష్, పఠాన్ కన్వీనర్ మేదర శంకర, జెడ్పిటిసి పాలే జయరాం నాయక్, మాజీ ఎంపీపీ ఫక్రుద్దీన్, పోతుల రామకృష్ణారెడ్డి, సర్పంచు అంజి, గుడిసె నాగరాజు, అతావుల్లా, బాబావలి తదితర పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





## క్రీడలలో ప్రతిభ కనబరచిన ఎక్సైజ్ ఉద్యోగులకు ఘన సన్మానం.

**పెనుకొండ మార్చి 12 సీమవార్త.** ఉమ్మడి జిల్లా లో జరిగిన ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ డిపార్ట్మెంట్ స్పోర్ట్స్ మీట్ లో ప్రతిభ కనబరసిన పెనుకొండ ఎక్సైజ్ సిబ్బందికి ఎక్సైజ్ సీఐ సృజన్ బాబు తన కార్యాలయంలో గురువారం ఘనంగా సన్మాణించారు.షటిల్ కాక్,100మీటర్ల పరుగు పందెంలో స్లామన్ రాజు,మహిళల్లో 100,200,800, మీటర్ల పరుగు పందెంలో ప్రభావతి లు మొదటి స్థానంలో గెలుపొందారు.అలాగే టెన్నిస్,లాంగ్ జంప్ లో ప్రభావతి అత్యంత ప్రతిభ కనబరచి తమ ఎక్సైజ్ స్టేషన్ కు పేరు తెచ్చారని ఎక్సైజ్ సీఐ సృజన్ బాబు పేర్కొన్నారు.కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్సైలు రాజశేఖర్,రాముడు సిబ్బంది పాల్గొన్నారు.



## స్వయం శక్తితో యువకులు ముందుకు వెళ్లాలి ఎమ్మెల్యే ఎంఎస్ రాజు

**మడకశిర మార్చి 12 సీమ వార్త** :యువకులు సమాజంలో స్వయం శక్తితో ముందుకు వెళ్లాలని తెలుగుదేశం పార్టీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్యే టిటిడి పాలకమండలి సభ్యులు ఎంఎస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పయ్య స్వామి తెలిపారు. గురువారం పట్టణం లోని ఎన్టీఆర్ సర్కిల్ నందు నూతన ఆర్ సి మొబైల్ షాప్ ను ప్రారంభించిన టిడిపి జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి . ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.



## బీడుపల్లి విద్యార్థులకు... సామకోటి విద్యా సామాగ్రి పంపిణీ.



**పుట్టపర్తి మార్చి 12 సీమ వార్త:** పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని బిడిపల్లి ప్రభుత్వ పాఠశాలలో గ్రీన్ భారత్ ఆధ్వర్యంలో సామకోటి ఆదినారాయణ ఆధ్వర్యంలో 10వ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు పెన్నులు, అట్టలు, స్కేలు ఇవ్వడం జరిగింది. సామకోటి ఆదినారాయణ మాట్లాడుతూ పిల్లలు బాగా చదువుకొని ఉన్నత స్థాయికి వెళ్ళాలి అని, ప్రతి ఒకరు చెట్లను నాటి, పరిసర ప్రాంతాలను క్లీన్ అండ్ గ్రీన్ గా ఉంచుకుందాం, అత్యధిక శాతం చెట్లను పెంచాలని "సేవ్ ది ట్రీ , సేవ్ ది నేచర్ అని వారు తోడ్పడాలని, విద్యార్థులకు "అల్ ది బెస్ట్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీనారాయణ, పాఠశాల టీచర్స్ పాల్గొన్నారు.

## బిల్లులు మంజూరు పై లోకా యుక్త లో సర్పంచ్ నాగరాజు ఫిర్యాదు.




**పెనుకొండ మార్చి 12 సీమవార్త:** పంచాయితీలో చేసిన పనులకు బిల్లులు మంజూరు చేయకుండా సంబంధిత అధికారులు నిర్లక్ష్యం చేయడంపై మావటూరు సర్పంచ్ నాగరాజు లోకయుక్తాలో ఫిర్యాదు చేసినట్లు గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు.ప్రజా ప్రతినిధిగా ఎన్నికై సొంత నిధులు బయట అప్పులు చేసి మావటూరు పంచాయతీ అభివృద్ధి లో భాగంగా అభివృద్ధి పనులు చేపట్టగా బిల్లులు మంజూరు చేయకుండా అధికారులు నిర్లక్ష్యం చేయడంపై చర్యలు తీసుకుని న్యాయం చేయాలని మావటూరు సర్పంచ్ నాగరాజు ఏ.పి లోకాయుక్త న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. తమ పదవి కాలం త్వరలో ముగియనుంది అయితే అధికారులు బిల్లులు మంజూరు చేయకపోవడంతో ఆర్థిక ఇబ్బందులూ పడుతున్నామని ఆయన లోకాయుక్త దృష్టికి తీసుకెళ్ళారు. రూ. 10 లక్షల 31 వేల 546 పెండింగ్ బిల్లులు ప్రభుత్వం నుంచి రావాల్సి ఉందని పంచాయతీ లో 7 లక్షల 52 వేల నగదు ఉండగా డ్రా చేయనివ్వకుండా ఎంపీడీవో, ఈఓఆర్డీ, పంచాయతీ కార్యదర్శులు అడ్డు పడుతున్నారన్నారు. మా హక్కులు కాలరాస్తున్నారని తెలుపగా విచారణ కోసం ఆదేశిస్తామని లోకాయుక్త న్యాయస్థానం కేసు నమోదు కు పిటిషన్ స్వీకరించిందని తెలిపారు.

## నేడు వి అగ్రహారంనకు ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్సీలు రాక



**అమరాపురం మార్చి 12సీమవార్త :**మండల పరిధిలోని వి అగ్రహారం గ్రామానికి నేడు శుక్రవారం మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మరియు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిలు విచ్చేస్తున్నట్లు అమరాపురం టిడిపి మండల కన్వీనర్ కృష్ణమూర్తి, మండల ప్రధాన కార్యదర్శి ఎం. నాగరాజ్ లు తెలిపారు. ముఖ్యంగా అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకం మూడో విడత డబ్బులను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైతుల ఖాతాలోకి జమ చేస్తున్న చేస్తున్న సందర్భంగా అమరాపురం మండల రైతులతో ప్రత్యేక సమావేశంను అగ్రహారం గ్రామంలోని సర్పంచ్ రామప్ప ధనుంజయ ఇంటి సమీపంలో ఏర్పాటు చేసినట్లు ఈ కార్యక్రమం నందు ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్సీలు మరియు రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యులు డాక్టర్ శ్రీనివాస్ మూర్తి, రాష్ట్ర వక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొంటున్నారని కావున అమరాపురం మండల తెలుగుదేశం బిజెపి జనసేన పార్టీ ముఖ్య నాయకులు శుక్రవారం మధ్యాహ్నం2 గంటలకు అమరాపురం టిడిపి కార్యాలయం వద్దకు రావాలని అక్కడి నుండి నాయకుల సమక్షంలో కలసి వి అగ్రహారం గ్రామానికి వెళ్లాల్సి ఉంటుందని వారు పేర్కొన్నారు. కూటమి నాయకులు కార్యకర్తలు అత్యధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## నేడు అన్నదాత సుఖీభవ పథకం ప్రారంభం

**– వ్యవసాయ అధికారి మంజునాథ్**





**అమరాపురం మార్చి 12 సీమవార్త :** మండల పరిధిలోని వి అగ్రహారం గ్రామం నందు శుక్రవారం మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మరియు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిలు అన్నదాత సుఖీభవ మరియు పీఎం కిసాన్ పథకం కార్యక్రమాన్ని శుక్రవారం మధ్యాహ్నం మూడు గంటలకు విడుదల చేయనున్నట్లు అమరాపురం వ్యవసాయ శాఖ అధికారి మంజునాథ్ తెలిపారు. ముఖ్యంగా అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకం మూడో విడత డబ్బులను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైతుల ఖాతాలోకి జమ చేస్తున్న చేస్తున్న సందర్భంగా అమరాపురం మండల రైతులతో ప్రత్యేక సమావేశంను అగ్రహారం సర్పంచ్ ధనంజయ తోటలో ఏర్పాటు చేసినట్లు ఈ కార్యక్రమానికి రైతులు అధికారులు ప్రజాప్రతినిధులు నాయకులు అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## పెనుగొండ గడ్డలో... స్టేట్ క్రికెట్ విజేత నీలం అశోక్ గణ సన్మానం.



**గోరంట్ల మార్చి 12 సీమ వార్త:** పెనుకొండ ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ కార్యాలయం లో బుధవారం సంధ్యా సమయాన ఏపీ సిపిఎస్ ఈఏ పెనుకొండ మండల నూతన కార్యవర్గాన్ని జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఎంపిక చేయడం జరిగింది. ఇందులో ఎన్జీవోలు మరియు సచివాలయ ఉద్యోగులు , ఉపాధ్యాయులు భాగస్వామ్యం కావడం విశేషం. హాజరైన సభ్యులందరూ నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. కార్యవర్గ ఎంపిక అనంతరం రాష్ట్రస్థాయి ప్రభుత్వ ఉపాధ్యాయుల క్రికెట్ టోర్నమెంట్ విజేతైన శ్రీ సత్యసాయి జిల్లా జట్టు సభ్యులైన ఏపీ సిపిఎస్ ఈఏ జిల్లా అధ్యక్షుడు నీలం అశోక్ ను , సంఘ వ్యవస్థాపకులు పాలెల రామాంజనేయులు యాదవ్ ను హాజరైన సభ్యులందరూ కలిసి సెలవా మరియు పూలమాలతో నూతన కార్యవర్గం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది. సభ్యులు మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో లీప్ ఉపాధ్యాయ క్రికెట్ టోర్నమెంట్ మొదటి విజేతగా సత్యసాయి జిల్లా పేరు లిఖించడానికి కృషిచేసిన సన్మాన గ్రహీతలకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రభాకర్ , మండల నూతన గౌరవాధ్యక్షులు ఖాదర్ , అధ్యక్షులు పి జి రఘు , ప్రధాన కార్యదర్శి చంద్ర , ఆర్థిక ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్ , సీనియర్ నాయకులు రంగేష్ కుమార్ , వెంకటేశు , రామాంజి , నరేష్ , మల్లి , హరీష్ రెడ్డి , ఆంజనేయులు , ఓబులేసు , శ్రీనివాసులు , రామక్రిష్ణ, చంద్రమౌళి , సంజీవ , పాల్గొన్నారు.

## రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ బోర్డు సభ్యులను సన్మానించిన మాజీ ఎమ్మెల్సీ గుండుమల



**మడకశిర మార్చి 12 సీమ వార్త:** రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ బోర్డు సభ్యులుగా నియమితులైన డాక్టర్ శ్రీనివాసమూర్తి నీ సన్మానించిన టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి . ఈ కార్యక్రమంలో కన్వీనర్లు నాగరాజు, లక్ష్మీనరసప్ప, కృష్ణమూర్తి, తిప్పే స్వామి, ఈరన్న, నాగరాజు, సింగల్ విండో అధ్యక్షులు దాసిరెడ్డి, కుమారస్వామి, మర్దన కుంటప్ప, నరేష్ కన్నా, గణేష్, అన్ని అనుబంధ కమిటీ నాయకులు పాల్గొన్నారు.

## బాలల పరిరక్షణ కమిటీ కమిషన్ సభ్యులకు ఘనంగా సన్మానం



**మడకశిర మార్చి 12 సీమ వార్త:**రాష్ట్ర బాలల పరిరక్షణ కమిటీ కమిషన్ సభ్యులుగా నూతనంగా ఎన్నికైన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తిని గురువారం నియోజకవర్గ టిడిపి నాయకులు ఘనంగా సన్మానించారు. పార్టీ అభివృద్ధికి ఎల్లప్పుడూ కృషి చేస్తూ పార్టీ నే నమ్ముకుని సేవలు అందిస్తున్న డాక్టర్ శ్రీనివాస్ మూర్తి సేవలను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం ఈ అవకాశం కల్పించిన జరిగిందని వారు మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఈ సందర్భంగా నియోజకవర్గ పరిధిలోని గుడిబండ మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు తెలియజేశారు.

## ఐ టి డి పి సభ్యులతో ఆత్మీయ సమావేశం నిర్వహించిన యువనేత గుమ్మనూరు ఈశ్వర్ గారు



**గుంతకల్ మర్చి 13 సీమా వార్త :**గుంతకల్లు నియోజకవర్గం గుత్తి పట్టణ టిడిపి కార్యాలయం నందు గుంతకల్లు నియోజకవర్గం గౌరవ శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం గారి తనయుడు యువనేత గుత్తి మరియు పామిడి ఇన్చార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ గుంతకల్లు నియోజకవర్గం నూతన ఐటీడీపి కమిటీ సభ్యులతో ఆత్మీయ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా గుమ్మనూరు ఈశ్వర్ గారు మాట్లాడుతూ సోషల్ మీడియా ద్వారా మన కూటమి ప్రభుత్వం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం గారు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేలా మీరందరూ పనిచేయాలని కచ్చితంగా మరల కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి సోషల్ మీడియా ద్వారా మీ వంతు కృషి చేయాలని ఈ సందర్భంగా గుమ్మనూరు ఈశ్వర్ గారు ఐటీడీపీ సభ్యులకు సూచించారు... ఈ కార్యక్రమంలో గుంతకల్లు నియోజకవర్గ ఐటీడీపీ సభ్యులు మరియు గుత్తి పట్టణ మరియు మండల కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ధర్మవరం నియోజకవర్గంలో మంత్రి సత్య కుమార్ యాదవ్ పర్యటన వివరాలు



**ధర్మవరం రూరల్ మార్చి 12 (సీమవార్త):** ధర్మవరం ఎమ్మెల్యే, ఆరోగ్య శాఖామంత్రి సత్య కుమార్ యాదవ్ ధర్మవరం నియోజకవర్గంలో మార్చి 14వ తేదీ నుంచి మార్చి 17 వరకు వివిధ అభివృద్ధి పార్టీ కార్యక్రమాలు, సమీక్ష సమావేశాలలో పాల్గొంటారని మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మార్చి 14న గంటలకు బిజెపి ప్రతిక్షణా కార్యక్రమం, వివిధ అభివృద్ధి పార్టీ కార్యక్రమాలపై సమీక్ష సమావేశం, రూరల్ పరిధిలో ఏర్పాటు చేసిన బిజెపి ప్రశిక్షణ కార్యక్రమం, తదుపరి ముదిగుబ్బ పట్టణంలో ఏర్పాటు చేసిన బిజెపి ప్రశిక్షణ కార్యక్రమాల్లో పాల్గొంటారు. తదుపరి మార్చి 16వ తేదీ నియోజకవర్గంలోని బత్తలపల్లి మండలం సంజీవపురంలోని కస్తూరి గాంధీ బాలికల పాఠశాలలో నిర్వహించే హ్యూమన్ పాపిలోమా వైరస్ టీకా కార్యక్రమం, ధర్మవరం టిటిడి కళ్యాణ మండపంలో నిర్వహించే అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు, మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించే చివరి మున్సిపల్ కౌన్సిల్ కార్యక్రమం, ఎన్డీఏ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ సత్యసాయి వాటర్ వర్క్స్ ,పంచాయతీరాజ్ మున్సిపాలిటీ సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం, తదుపరి 17వ తేదీ ఎన్డీఏ కార్యాలయంలో ఆర్ అండ్ బి నేషనల్ హైవేస్ ఏపీ ట్రాన్స్కో ఇరిగేషన్ సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం, పట్టణంలో నూతనంగా నిర్మించనున్న చేనేత క్లస్టర్ సైటు, ఆయుర్వేద వైద్య కళాశాల స్థలము, సద్భావన స్థలము, బీసీ భవన్ స్థలాలను సందర్శించుట లాంటి కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. కావున ఎన్డీఏ నాయకులు కార్యకర్తలు, నియోజకవర్గ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని పర్యటన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

## ప్రజాసేవకు ఎల్లప్పుడు అంకిత భావంతో ఉంటాం

**– వైసిపి కన్వీనర్ లక్ష్మిరెడ్డి,జడ్పిటిసి దామోదర్ రెడ్డి**



**ఓబులదేవరచెరువు (మార్చ్13)సీమవార్త:** ప్రజలకు సేవ చేయడానికి ఎల్లప్పుడూ అంకితభావంతో ఉంటామని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ లక్ష్మీరెడ్డి,జెడ్పిటిసి దామోదర రెడ్డిలు పేర్కొన్నారు.స్థానిక వైయస్సార్ విగ్రహం వద్ద గురువారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని నాయకులు,కార్యకర్తలు వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.... పార్టీ ఆవిర్భవించిన కొద్ది కాలంలోనే జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యారని ప్రజల్లో ఆయనపై విపరీతమైన నమ్మకం ఉందన్నారు. జగన్ పాలించిన ఐదేళ్లలో ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు ముందుకు తీసుకువచ్చి ప్రజలకు మంచి చేస్తారన్నారు. గడిచిన రెండేళ్లలో తెలుగుదేశం పార్టీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రజలకు మోసం చేస్తున్నారన్నారు.వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో తిరిగి వైయస్సార్ పార్టీ అధికారంలోకి వస్తుందని జగన్ ముఖ్యమంత్రి అవుతారన్నారు.ప్రజలు ఇప్పటికే చంద్రబాబు పాలనపై విసుగు చెందారని ఎప్పుడెప్పుడు ఐదేళ్లు ముగుస్తుందా అని ఎదురుచూస్తున్నారు అన్నారు.ఈ కార్యక్రమంలో టౌన్ కన్వీనర్ కోళ్ల కృష్ణారెడ్డి సర్పంచ్లు జగన్మోహన్ చౌదరి,గోవిందు నాయకులు అశ్వత్ రెడ్డి, సతీష్ రెడ్డి,నిసార అహ్మద్,సోమశేఖర్ రెడ్డి, రమేష్, శ్రీరాములు,రంగారెడ్డి తో పాటు పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాలలో 10 మంది విద్యార్థులు ఎన్ ఎం ఎం ఎస్ కు ఎంపిక




**అమరాపురం మార్చి 12 సీమవార్త:** మండల కేంద్రంలోని పీఎం ఆదర్శ పాఠశాల యందు ఎన్ ఎం ఎం ఎస్ పరీక్షల్లో 8వ తరగతి చదువుతున్న10 విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి కేంద్ర ప్రభుత్వం అందించే స్కాలర్ షిప్ కు ఎంపికైనట్లు ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ కె. ప్రియాంక, వైస్ ప్రిన్సిపాల్ హనుమన్న లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అందించే ఉపకార వేతనం నకు ఎంపికైన 8వ తరగతి చదువుతున్న విద్యార్థులు వై హిమబిందు, శిరీష, లహరి, అనంతకుమార్, తరుణ్ తేజ్, వేణుగోపాల్, రోహిత్, చిదానంద, భాస్కర్ ,సంజీవ్ కుమార్ లు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ కె. ప్రియాంక తెలిపారు. ఆదర్శ పాఠశాల నుండి అత్యధిక సంఖ్యలో విద్యార్థులు కేంద్ర ప్రభుత్వం 9వ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు అందించే ఉపకార వేతనంనకు ఎంపికైన విద్యార్థినీ విద్యార్థులను ప్రిన్సిపాల్ మరియు వైస్ ప్రిన్సిపాల్ తోపాటు పాఠశాల ఉపాధ్యాయ బృందం అభినందించారు. ముఖ్యంగా ఈ విద్యార్థులను పరీక్షల్లో రాణించటానికి కష్టపడి కృషిచేసిన ఉపాధ్యాయులు పి అశోక్ కుమార్, ఎం జ్యోతి, ఎస్ పద్మజలకు ప్రత్యేకంగా పాఠశాల ప్రిన్సిపాల్ మరియు బోధన మరియు బోధనేతర సిబ్బంది అభినందనలు తెలిపారు.

## కళ్యాణదుర్గం మాజీ ఎమ్మెల్యేకు ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు పరామర్శ

**త్వరగా కోలుకోవాలని ఆకాంక్ష.**



**మడకశిర మార్చి 12 సీమ వార్త:** ఉమ్మడి అనంతపురంజిల్లా తెలుగుదేశంపార్టీ మాజీ అధ్యక్షులు, కళ్యాణదుర్గం మాజీ శాసనసభ్యులు ఉన్నం హనుమంతరాయ చౌదరి ని కిమ్స్ సవేరా హాస్పిటల్ లో మడకశిర శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు శ్రీసత్యసాయిజిల్లా టీడీపీ అధ్యక్షులు ఎం.ఎస్.రాజు గురువారం పరామర్శించారు. అనారోగ్య సమస్యలతో ఆసుపత్రిలో చేరిన హనుమంతరాయ చౌదరిని ఎం.ఎస్.రాజ ఉమ్మడి అనంతపురంజిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వడ్డే వెంకట్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి రాయల్ మురళి, టీడీపీ వాణిజ్య విభాగం రాష్ట్ర కార్యదర్శి చూచి హరి ప్రసాద్ లు పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిపై కుటుంబ సభ్యులను ఆరా తీశారు. హనుమంతరాయ చౌదరి త్వరగా

## ఆంగ్లం రీడింగ్ పోటీల్లో ప్రథమ బహుమతి పొందిన మున్సిపల్ బాలిక ఉన్నత పాఠశాల విద్యార్థిని బండారు చైత్ర లక్ష్మి.




**ధర్మవరం రూరల్ మార్చి 12 (సీమవార్త):** ఇటీవల కొత్తచెరువు పట్టణంలో జరిగిన జిల్లా స్థాయి భాష ఉత్సవాల్లో భాగంగా ఆంగ్లం రీడింగ్ పోటీల్లో పట్టణంలోని సంజయ్ నగర్లో గల మున్సిపల్ బాలికల ఉన్నత పాఠశాల లోని బండారు చైత్ర లక్ష్మీ ప్రథమ స్థానం లో గెలుపొందిందని హెడ్మాస్టర్ జ్యోతిలక్ష్మి తెలిపారు. తదుపరి ఈ విద్యార్థిని రాష్ట్రస్థాయిలో జరిగే భాషా ఉత్సవాల్లో పాల్గొంటారని తెలిపారు. అనంతరం హెడ్మాస్టర్ తో పాటు ఉపాధ్యాయ బృందం, పాఠశాల విద్యార్థినీలు, అభినందన శుభాకాంక్షలు తెలియజేశారు.

సీమ వార్త
తెలుగు దినపత్రిక

# వైకాపా పాలనలోనే అభివృద్ధి సాధ్యం

**మడకశిర మార్చి 12 సీమ వార్త :** పట్టణంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. సమన్వయకర్త ఈరలక్కప్ప , రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ వై సి గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని. పట్టణంలోని వైయస్సార్ సర్కిల్లో దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి ఆవిర్భావ దినోత్సవాన్ని సంబరంగా జరుపుకున్న వైయస్సార్ సిపి శ్రేణులు. అనంతరం సమన్వయకర్త ఈరలక్కప్ప మాట్లాడుతూ పార్టీ స్థాపకుడు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి పాలనలో సంక్షేమం, అభివృద్ధికి కృషి చేశారన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో సంక్షేమం, అభివృద్ధిని కూటమి నాయకులు విస్మరించారని ఆరోపించారు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర వక్కలిగా విభాగాల అధ్యక్షులు రంగేగౌడ్ , రాష్ట్ర పంచాయతీరాజ్ కార్యదర్శి నాగభూషణ రెడ్డి రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి సత్యనారాయణ మండల అధ్యక్షులు రామిరెడ్డి, రాష్ట్ర మాజీ వక్కలిగా కార్పొరేషన్ డైరెక్టర్ నాగరాజు, జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి టిడిపల్లి రంగనాథ్ మడకశిర నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షులు శేషాద్రి. క్రిస్టియన్ మైనార్టీ సెల్ అధ్యక్షులు నరసింహులు. పబ్లిక్ సిటీ వింగ్ అధ్యక్షులు సికిందర్. బూత్ కమిటీ అధ్యక్షులు మల్లికార్జున, ఎంపీపీ కవితా సత్యనారాయణ, మాజీ సర్పంచ్ కల్లుమరి శ్రీరాములు, పట్టణ కన్వీనర్ సతీష్ కుమార్, పట్టణ ఉపాధ్యక్షులు గోపి, మధు, కౌన్సిలర్లు రామచంద్రారెడ్డి, జయరాజ్, అన్సర్ ఖాన్, పట్టణ కార్యదర్శి అంజలి, రఘునందన్, ఓంకుమార్, సోషల్ మీడియా కన్వీనర్ నగేష్, కో కన్వీనర్ ధను మండల కార్యదర్శి నరేష్ రెడ్డి, సుధాకర్, మరియు వైఎస్ఆర్సిపి నాయకులు చాంద్ భాషా, దివాకర్ మరువపల్లి రుద్రప్ప,మలేషప్ప చంద్రశేఖర్, శేఖర్, లక్ష్మి నారాయణ సురంగాల నాగరాజు, నరసింహులు, రాజశేఖర్, మొదలగు వైఎస్ఆర్సిపి రాష్ట్ర, జిల్లా, మండల, పంచాయితీ, గ్రామ నాయకులు కార్యకర్తలు అత్యధికంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# పదవ తరగతి పరీక్షల సన్నాహాలను పరిశీలించిన మంత్రి ఇన్చార్జ హరీష్ బాబు.

**ధర్మవరం మార్చి 12, సీమ వార్త;** ధర్మవరం పట్టణంలో పదవ తరగతి విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయడానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి స్థాయిలో ఉండాలని మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా మార్చి 16వ తేదీ నుండి పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో ధర్మవరం పట్టణంలోని కొత్తపేట రామ్‌నగర్ ప్రాంతంలో ఉన్న పురపాలక సంఘ బాలికోన్నత పాఠశాల, ఎస్.పి.సి.ఎస్. మున్సిపల్ హై స్కూల్, జి.వి.ఇ. బాలికోన్నత పాఠశాలలను పదవ తరగతి పబ్లిక్ పరీక్షా కేంద్రాలుగా ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆదేశాల మేరకు నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు ఈ పరీక్షా కేంద్రాల్ని ప్రత్యక్షంగా సందర్శించి అక్కడ జరుగుతున్న ఏర్పాట్లను సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని పాఠశాలల సిబ్బందికి సూచించారు. ముఖ్యంగా పరీక్షా గదుల్లో సరైన కూర్చునే ఏర్పాట్లు, తాగునీటి సదుపాయం, విద్యుత్ సరఫరా, పరిశుభ్రత, మరుగుదొడ్ల సౌకర్యాలు వంటి అంశాలను ప్రత్యేకంగా పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా కళా జ్యోతి సర్కిల్‌లోని జి.వి.ఇ. బాలికోన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులతో హరీష్ బాబు కలిసి భోజనం చేసి వారి పరిస్థితులను, చదువు గురించి అడిగి తెలుసుకున్నారు. పరీక్షలకు హాజరయ్యే ప్రతి విద్యార్థి విజయవంతంగా పరీక్షలు పూర్తి చేసి మంచి ఫలితాలు సాధించి తమ తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ధర్మవరం పట్టణానికి గౌరవం తీసుకురావాలని ఆకాంక్షించి, విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల హెడ్మాస్టర్లు, పాఠశాల సిబ్బంది, బిజెపి నాయకులు బిల్లే శ్రీనివాసులు, అశ్వత్ నారాయణ, బోయ వేణు, మదన్, తదితరులు పాల్గొన్నారు.






# ఘనంగా జరిగిన వైయస్సార్ పార్టీ 16 ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.

**- వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు.**

**ధర్మవరం మార్చి 12, సీమ వార్త :** ధర్మవరం పట్టణంలోని వైయస్సార్ పార్టీ నాయకులు 16వ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి ఆదేశాల మేరకు, జిల్లా ప్రతినిధి గుర్రం శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలోని ఎస్బిఐ కాలనీలోగల వైఎస్సార్సిపి పార్టీ కార్యాలయం వద్ద పార్టీ జెండాను నాయకులు, కార్యకర్తలు ఎగరవేశారు. తదుపరి కేక్ కట్ చేసి సంబరాలను జరుపుకున్నారు. అనంతరం బైకులపై ర్యాలీగా వెళ్లి పిఆర్టి సర్కిల్లోని వైయస్సార్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం గుర్రం శ్రీనివాస్ రెడ్డి, వైయస్సార్ జిల్లా ఉపాధ్యక్షుడు మాసపల్లి సాయికుమార్ తదితర నాయకులు మాట్లాడుతూ, వైయస్సార్సిపి పార్టీ జగన్మోహన్ రెడ్డి రాజకీయాలలో విలువలుతో కూడిన రాజకీయం నేర్పారని ప్రజల్లో నమ్మకాన్ని సంపాదించుకున్నారని తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తన తండ్రి అడుగుజాడల్లో నడుస్తూ రాష్ట్ర ప్రజల మన్ననను పొందారని తెలిపారు. పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పెట్టుకొని మంచి పాలన గత ఐదు సంవత్సరాలు కిందట అందించడం జరిగిందన్నారు. సచివాలయ వ్యవస్థ ద్వారా ఎంతో మంది పేద ప్రజలకు, రాష్ట్ర సమస్యలను తీర్చడం జరిగిందన్నారు. పార్టీ కార్యకర్తలే ప్రథమ ప్రాధాన్యం ఉంటుందని ఆనాడు జగన్మోహన్ రెడ్డి కలిసి ఐక్యంగా శ్రమించి రానున్న రోజుల్లో తిరిగి మన పార్టీని గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. నవరత్నాల పథకాలను పేద ప్రజల వద్దకు చేర్చిన మహనీయుడు జగన్మోహన్ రెడ్డి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కోటిరెడ్డి బాల్రెడ్డి, నీలూరి ప్రకాష్, వైస్ చైర్మన్లు వేముల జయరాం రెడ్డి, పెద్దిరెడ్డి గారి శ్రీనివాసులు గోరకాటి పురుషోత్తం రెడ్డి, అగిలే శంకర్ రెడ్డి, నందమూరి నారాయణరెడ్డి, మాసపల్లి సాయికుమార్, బాషా, వేముల అమర్నాథ్ రెడ్డి ,పురుషోత్తం రాయల్, దేవరకొండ రమేష్ చౌడప్ప వరలక్ష్మి జిగ్గా కంబాగిరి, కత్తి పెద్దన్న, బాదం గోపాల్, కేత లోకేష్, గూండా ఈశ్వరయ్య, శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.





# 14వ రోజుకు చేరుకున్న రిలే నిరాహార దీక్షలు

**- జయకృష్ణ ట్రస్ట్ అధ్యక్షుడు డాక్టర్ వివేక్ కుళ్లాయప్ప యాదవ్**

**ధర్మవరం రూరల్ మార్చి 12 (సీమవార్త):** మా సమస్యలు పరిష్కారం అయ్యేలా ప్రభుత్వం చొరవ చూపాలని, అంతవరకు రిలే నిరాహార దీక్షలు ఆపేది లేదని, దేవాలయాలు ప్రభుత్వ ఆధీనంలో ఉండరాదని జయకృష్ణ ట్రస్ట్ అధ్యక్షులు డాక్టర్ వివేక్ కుళ్లాయప్ప యాదవ్ తెలిపారు. పట్టణంలోని హిందువులు కూడా రోజురోజుకు దీక్షకు మద్దతు పలుకుతూ నాటికి 14వ రోజుకు చేరుకుంది. అనంతరం డాక్టర్ వివేక్ మాట్లాడుతూ ఈ దీక్షలకు పట్టణంలోని పోతులయ్య, సంఘాల శీను.. ఎస్సీ ఎస్టీ జన సంఘం, ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు వెంకటేష్, వారి సంఘ సభ్యులు, గట్టు గంగాధర్, రిటైర్డ్ తాసిల్దార్ రామ్మోహన్, పల్లం వెంకటేశులు, చారు గుండ్ల ఓబులేష్, కోటి శ్రీవత్స, రామదండు ఆ దెబ్బ, జి అనిల్, రాజు, ప్రదీప్, సుబ్బరాయుడు దీక్షకు వచ్చి సంఘీభావాన్ని తెలిపారు. ఆనాటి నుండి ఈనాటి వరకు హిందూ దేవాలయాలలో జరుగుతున్న అన్యాయాలు, పరిష్కరించని సమస్యలపై హిందూ సమ్మేళనా కమిటీ పోరాటం చేస్తుందని తెలిపారు.



గత కొన్ని సంవత్సరాలుగా తాము హిందూ ధర్మం కాపాడడం కోసం అనేక పోరాటాలు సల్పడం జరిగిందని, సమస్యలు పరిష్కారం కాకపోవడంతో ఈ నిరాహార దీక్షల చేస్తున్నామని తెలిపారు. దేవాలయాలను ప్రభుత్వ ఆధీనం నుండి తొలగించాలని, స్వతంత్ర హిందూ సనాతన బోర్డు ఏర్పాటు చేయాలని, విద్యా సంస్థలలో హిందూ ధర్మ బోధన అనుమతించాలని, దేవాలయ మాన్యాలు ఆక్రమణలు తొలగించాలని, హిందూ మైనారిటీ విద్యాసంస్థలు ఏర్పాటుకు అనుమతించాలని, పూజారులకు 15వేల రూపాయలు నెలసరి వేతనం ఇవ్వాలని, పల్లెటూరు లలో ప్రజల ప్రాణాలు కాపాడడానికి పల్లెటూరు హాస్పిటల్ లో 24 గంటల పాటు ఎంపీపీ ఎస్ డాక్టర్ అందుబాటులో ఉండాలని, ప్రతి పీహెచ్సీ లో ముగ్గురు ఎంపీపీ ఎస్ డాక్టర్లను ప్రభుత్వం వెంటనే నియమించాలని వారు డిమాండ్ చేశారు.

## ఎమ్మెల్యే వ్యక్తిగత సహాయకులు రవి తండ్రిని పరామర్శించిన టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల

**మడకశిర మార్చి 12 సీమ వార్త** టిడిపి జిల్లా అధ్యక్షులు మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు వ్యక్తిగత సహాయకులు గతంలో మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి వ్యక్తిగత సహాయకులుగా పనిచేసిన రవికుమార్ వాళ్ల తండ్రి అంజినప్ప విశ్రాంత ఉపాధ్యాయులు గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నారు, విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి పరామర్శించిన టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి. ఈ కార్యక్రమంలో కన్వీనర్లు సింగల్ విండో అధ్యక్షులు నాయకులు పాల్గొన్నారు.



## మాదకద్రవ్యాలతో జీవితాలు నాశనం

**- యువత మాదక ద్రవ్యాలకు బానిసలు అయితే జీవితాలు సర్వనాశనం**

**- జిల్లా లిగల్ సెల్ ఇంచార్జ్,సబ్ ఇన్స్పెక్టర్ హనుమంతు**

**గుంతకల్ మర్చి 13 సీమా వార్త :** గుంతకల్ గురువారం స్థానిక శ్రీ శంకరానందగిరి స్వామి డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ కే.వెంకటేశ్వర్లు అధ్యక్షతన యాంటీ డ్రగ్స్ అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా సబ్ ఇన్స్పెక్టర్ హనుమంతు మాట్లాడుతూ జీవితాలను నాశనం చేసే మాదక ద్రవ్యాల పట్ల యువత అప్రమత్తంగా ఉండాలని,వాటికీ బానిసకావద్దని కోరారు. డ్రగ్స్ తదితర మత్తుపదార్థాలు అక్రమ రవాణా చేసే వ్యక్తులు చట్ట ప్రకారం కఠిన చర్యలకు గురవుతారని అన్నారు. డ్రగ్స్, గంజాయి సంబంధిత సమాచారం లేదా ఫిర్యాదుల కోసం లేదా ఎవరైనా యువత డ్రగ్స్ కు అలవాటు పడినట్లు తెలిస్తే టోల్ ఫ్రీ నెంబర్ 1 9 7 2 కాల్ చేసి సమాచారం అందించాలన్నారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి బాధ్యతాయుతమైన పౌరులుగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. డ్రగ్స్ మరియు గంజాయి వాడకం వల్ల కలిగే శారీరక, మానసిక,సామాజిక, చట్టపరమైన పరిణామాలను ఆయన వివరించారు. . ప్రిన్సిపల్ డాక్టర్ కె వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మత్తు పదార్థాలు వల్ల కలిగే నష్టాల గురించి యువత తెలుసుకొని మంచి మార్గంలో నడవాలని ఆయన సూచించారు. డ్రగ్స్ ను నివారించడంలో ప్రతి ఒక్కరు కృషి అవసరం అన్నారు. మత్తు పదార్థాల వల్ల విద్యార్థులు భవిష్యత్తును అంధకారం చేసుకోవద్దని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్.సురేష్ బాబు, కళాశాల ఈగల్ సేల్ కోఆర్డినేటర్ డాక్టర్ వరప్రసాద్, అధ్యాపకులు టి. వెంకటరమణ, బసెట్టి క్రిష్టయ్య, చంద్రశేఖర్, పాల్గొన్నారు.





## మిస్సింగ్ కేసును 24 గంటల్లో చేదించిన ఎస్సై బాలముని, కానిస్టేబుల్ ఓబులేష్, కుళ్లాయప్ప

**గుంతకల్ మర్చి 13 సీమా వార్త :** అనంతపురం జిల్లా గుంతకల్ పట్టణం, రెండు రోజుల క్రితం గుంటకల్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధికి చెందిన, పులిగుట్టపల్లి గ్రామ వాసి, ఉపాధ్యాయులు కురుబ జయరాముడు గారి కుమారుడు, ప్రవీణ్ పట్టణంలో గల స్థానిక చైతన్య పాఠశాల నందు పదవ తరగతి జరుగుతున్న ప్రవీణ్, మనస్థాపంతో ఇంటి నుంచి వెళ్లిపోయాడు, అనంతరం ప్రవీణ్ వారి తల్లి తండ్రి బంధువుల్లో ప్రతి ఒక్కరిని అడిగి వెతికిన ప్రయోజనం లేకపోవడంతో, స్థానిక రూరల్ పోలీస్ స్టేషన్ కి వెళ్లి ఫిర్యాదు చేయగా, స్థానిక డిఎస్పి శ్రీనివాస్ గారి, సీఐ ప్రవీణ్ కుమార్ గారి ఆదేశాల మేరకు, ఎస్సై బాలముని, ఆధ్వర్యంలో కానిస్టేబుల్, ఓబులేష్, కుళ్లాయప్ప, తమదైన శైలిలో బాలున్ని వెతకడం ప్రారంభించి, బాలుడు కళ్యాణ్ దుర్గం పట్టణం నందు, వారి స్నేహితులు ఇంట్లో ఉన్నాడని గుర్తించిన కానిస్టేబుల్స్ ఓబులేసు కుళ్లాయప్ప, కళ్యాణ్ దుర్గం పట్టణానికి వెళ్లి బాలుని తీసుకొచ్చి, ఎస్ఐ గారి సమక్షంలో పాల్గొని వారి అప్పగించడం జరిగింది, అనంతరం బాలుడి తండ్రి జయరాముడు మాట్లాడుతూ, ఫిర్యాదు చేసిన 24 గంటల్లోనే మా బాలుని మాకు అప్పగించినందుకు, కాకుండా 16వ తేదీ మా కుమారుడు పదో తరగతి పరీక్షలు రాయున్నాడు, పరీక్షలు ఎక్కడ రాయలేడు అని, మా బాబు ఏమైపోయాడు అని అయోమయంలో ఉన్న మాకు, బాలుని అప్పగించడం, సంతోషమని, ఎస్సై బాల ముని గారికి, అరె సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నానని అన్నారు, బాలుని ఆచూకీ కనుకొని బాలుని తల్లిదండ్రులకు అప్పగించడంలో కీలక పాత్ర వహించిన, ఎస్సై బాలముని, ని కానిస్టేబుల్స్ ఓబులేష్, కుళ్లాయప్ప లను, డిఎస్పి శ్రీనివాస్ అభినందించారు.



## రహదారి సమస్యను పరిష్కరిస్తాం... ఆర్డీవో

**గాండ్లపెంట, మర్చి 12 సీమవార్త:** మండల కేంద్రానికి సమీపంలో ఆగిపోయిన రహదారి సమస్యను పరిష్కరిస్తామని కదిరి ఆర్డీవో వివిఎస్ శర్మ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఇక్కడ అర్ధాంతరంగా ఆగిపోయిన రహదారి ని గురువారం ఆర్డీవో వీవీఎస్ శర్మ , రెవిన్యూ అధికారులు సందర్శించారు. అనంతరం ఇక్కడ దారిని అడ్డగించిన భూ యజమాని లియాకత్ ఆలీతో ఆర్డీవో మాట్లాడారు. ఇక్కడ రహదారిని సర్వే చేయించి త్వరలో అనువైన రహదారిని ఏర్పాటు చేస్తామన్నారు. అంతవరకు ఓపిక పట్టాల్సిందిగా ఆర్డీవో ఇరువురికి సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ బాబూరావు, ఎంపీపీ సోమశేఖర్ రెడ్డి, తెదేపా మండల కన్వీనర్ ప్రసాద్, సింగిల్ విండో మాజీ అధ్యక్షుడు వెంకటరమణారెడ్డి, మాజీ సర్పంచ్ కాకర్ల రవీంద్రారెడ్డి, సీనియర్ సహాయకులు జాఫర్ వలి,వీఆర్వో రమణ,పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.



భూ యజమానితో మాట్లాడుతున్న ఆర్డీవో

## కిడ్నీ బాధితులు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి.

- ప్రభుత్వ ఆసుపత్రి కమిటీ సభ్యులు సంకారపు నరసింహులు.




**ధర్మవరం మార్చి 12, సీమ వార్త :** కిడ్నీ బాధితులు ఆరోగ్యం పట్ల తప్పనిసరిగా శ్రద్ధను వహించాలి అని ప్రభుత్వాసుపత్రి కమిటీ సభ్యులు సంకారపు నరసింహులు తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని పోతుకుంట రోడ్డు వద్ద గల డయాలసిస్ ఆసుపత్రి కేంద్రంలో ప్రపంచ మూత్రపిండముల దినోత్సవం (వరల్డ్ కిడ్నీ డే) రోగుల నడుమ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి ఆవరణములో కిడ్నీ తో వేసిన ముగ్గులు, బొమ్మలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులు రిటైర్డ్, ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు డాక్టర్ నరసింహులు తో పాటు పుల్లయ్య, రాధమ్మ, డాక్టర్ రంజిత్, డాక్టర్ గణేష్ ,డాక్టర్ వైష్ణవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, డయాలసిస్ కేంద్రంలో ఇప్పటివరకు 66 మంది వైద్య చికిత్సలను పొందుతూ ఆరోగ్యవంతులుగా ఉంటున్నారని ఈ సౌకర్యాన్ని కలిగించిన ధర్మవరం ఎమ్మెల్యే ,ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. తదుపరి రోగులకు అందుతున్న సేవలను గూర్చి అడిగి తెలుసుకున్నారు. ఈ డయాలసిస్ కేంద్రం వలన ఎంతోమంది ప్రాణదాతలుగా ఉంటున్నారని తెలిపారు. డయాలసిస్ రోగులు ఎటువంటి ఆహారం తీసుకోవాలి, మందులు తీసుకోవాలన్న జాగ్రత్తలను విధి విధానాలను వివరించారు. అనంతరం ల్యాబ్ టెస్టు యొక్క ఫలితాలతో పాటు వాటి ద్వారా వైద్య చికిత్సలు కూడా పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో రిటైర్డ్ డాక్టర్ నర్సింహులు రోగులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన ఆసుపత్రి మేనేజర్ మునింద్రులను డాక్టర్లు అభినందించారు. ఈ కార్యక్రమంలో రోగులు తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాన కార్యక్రమం చేయడంలోనే నిజమైన సంతృప్తి ఉంది. యువర్స్ ఫౌండేషన్ సభ్యులు వైకే శ్రీనివాసులు .



**ధర్మవరం రూరల్ మార్చి 12 (సీమవార్త):** అన్నదాన కార్యక్రమం యువర్స్ ఫౌండేషన్ సభ్యులు వై కె శ్రీనివాసులు, మోహన్, గదే రమేష్, సత్రశాల మల్లికార్జున, కేత లోకేష్ తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో 250 మందికి అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ నేటి ఈ కార్యక్రమానికి దాతగా యువర్ ఫౌండేషన్ సభ్యులు వ్యవహరించడం జరిగిందన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా దాతల సహాయ సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ తిపేంద్ర నాయక్ మాట్లాడుతూ యువర్స్ ఫౌండేషన్ వారు చేస్తున్న వివిధ సేవా కార్యక్రమాలు ప్రజలకు వరంలాగా మారాయని తెలుపుతూ ప్రభుత్వ ఆసుపత్రి తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ సుమలత తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ టి ఏ. యాక్ట్ , హెచ్ ఆర్ ఏ. జిల్లా అధ్యక్షులుగా జింకా ప్రదీప్



**అనంతపురం, మార్చి 12 ( సీమ వార్త):** సమాచార హక్కు చట్టం, మానవహక్కుల సంఘం జిల్లా అధ్యక్షులుగా జింకా ప్రదీప్ కుమార్ ను నియమిస్తూ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు, జాతీయ అధ్యక్షులు డాక్టర్ కొమ్మోజు రమేష్ , ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ సమాజంలో మీడియా ప్రభావం ఎంత పెద్ద ఎత్తున ఉన్నా సమాచారం తెలుసుకోవడంలో ప్రజలు నిర్లిప్తంగా ఉన్నారని అన్నారు.ఏదైనా సమస్య వచ్చినపుడు సమస్య పరిష్కారానికి అవసరమైన చట్ట వినియోగంలో వెనుకబడి ఉన్నారని అన్నారు.ప్రజల ఇబ్బందులు, అవసరాలు దృష్టిలో ఉంచుకుని ప్రజలను చైతన్యం చేయాల్సిన అవసరం చాలా ఉందన్నారు.అదే విధంగా పటిష్ట రాజ్యాంగం ఉండి చట్టం అమలుకు వ్యవస్థలు ఎన్ని ఉన్నా వ్యవస్థల కళ్ళుకప్పి ప్రజలను బాధించేవారు, దోచుకునే వారు అధికంగా ఉన్నారని వివరించారు. ఇలాంటి సందర్భాలలో బాధితులకు బాసటగా నిలిచేందుకు తమ సంఘం కృషిచేస్తున్నారు.ఎక్కడైనా ప్రజల హక్కులకు భంగం వాటిల్లినా, మానవహక్కుల ఉల్లంఘన జరిగినా తక్షణం తమకు ఫిర్యాదు చేయాలన్నారు. సమస్యను దృష్టిలో ఉంచుకుని సంబంధిత అధికారులతో చర్చించి సమస్య పరిష్కారానికి కృషిచేస్తామని వివరించారు.ఇందుకు గాను 7760414566 ఫోన్ నెంబర్ పై సంప్రదించాలని తెలిపారు.కాగా ఆయన ఎంపిక పట్ల నగరంలోని పలు సంఘాల నేతలు హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు.

## ఉచిత న్యాయ సేవ, చట్టాలపై అవగాహన.




**కొత్తచెరువు మార్చి 12 సీమ వార్త.:** ఉచిత న్యాయ సేవ, చట్టాలపై అవగాహన కార్యక్రమాన్ని గురువారం టింబక్టివ్ కలెక్టివ్ ఆర్థిక సహకారంతో గురువారం నిర్వహించారు.మహాశక్తి సమైక్య ఆధ్వర్యంలో ఆదిశక్తి సొసైటీ మహాశాక్తి పాలకవర్గం కొత్తచెరువు, పుట్టపర్తిమండలలో అవగాహన సదస్సులు నిర్వహించారు.టింబక్టు సీఈవోలు జ్ఞానేశ్వరి ఆధ్వర్యంలో కొత్తచెరువు మండలం నాగిరెడ్డిపల్లి గ్రామంలో ఆదిశక్తి సొసైటీ ఉచిత న్యాయ సేవా సదస్సును నిర్వహించారు. ముఖ్యంగా ఈ కార్యక్రమంలో భాగంగా గృహహింస చట్టంపై ఆదిశక్తి సొసైటీ సిబ్బంది పాలకవర్గం నాటిక రూపంలో మహిళలకు అవగాహన కల్పించారు. చట్టాలపై అవగాహన నాటిక రూపంలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలు వాటిపరిష్కారాలు గురించి అవగాహన కల్పించారు. ఈ అవగాహన సదస్సులో ఆదిశక్తి సొసైటి సికె పల్లి మండలం సీఈవో కవిత లీగల్ అడ్వైజరీ కమిటి సభ్యులు, మహాశక్తి సీఈవో రమీజాబీ, అసోసియేట్ రవళి, మేనేజర్ , మహ్మాక్తి పాలకవర్గం మహిళలు పాల్గొన్నారు.

# బసవతారకం ఆసుపత్రి సేవల్ని క్షేత్రస్థాయికి తీసుకొచ్చిన ఘనత ఎమ్మెల్యే బాలక్రిష్ణదే.

- క్యాన్సర్ బాధితులకు వారు అందిస్తున్నసేవలు వెలకట్టలేనివి.
- పాపంపేటలో బసవతారకం ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత క్యాన్సర్ నిర్ధారణ శిబిరం.
- అవసరమైన వారికి ఉచితంగా చికిత్సలు అందిస్తారన్న పరిటాల శ్రీరామ్.







**ధర్మవరం మార్చి 12, సీమ వార్త :** హైదరాబాద్ కేంద్రంగా ఎంతో మంది ప్రాణాలు కాపాడుతున్న బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి సేవల్ని క్షేత్రస్థాయికి తీసుకొచ్చిన ఘనత ఎమ్మెల్యే నందమూరి బాలక్రిష్ణదేనని ధర్మవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. రాప్తాడు నియోజకవర్గం అనంతపురం రూరల్ మండల పరిధిలోని పాపంపేటలో బసవతారకం ఇండో - అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో క్యాన్సర్ వ్యాధిపై అవగాహన మరియు ఉచిత క్యాన్సర్ నిర్ధారణ శిబిరాన్ని నిర్వహించారు. హైదరాబాద్ కు చెందిన ప్రముఖ వైద్యులు డా.రవి శంకర్, డా.జ్యోతి, డా.మన్విత, డా.ప్రభాకర్ ఈ కార్యక్రమానికి తరలివచ్చారు. క్యాంప్ మేనేజర్ లక్ష్మణ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. పాపంపేటలో వందలాది మందికి ఎక్స్-రే చెస్ట్, అల్ట్రాసౌండ్, అబ్డోమెన్, అల్ట్రాసౌండ్ నెక్, మమ్మోగ్రఫీ, పాప్స్మెర్ వంటి అత్యాధునిక పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. ఈ శిబిరాన్ని ధర్మవరం టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ సందర్శించారు. వైద్యులతో మాట్లాడి ఈ ప్రాంతంలో ప్రజలకు ప్రాథమికంగా నిర్ధారించిన పరీక్షల గురించి ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భయంకరమైన క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న ఎంతో మంది ప్రాణాలు కాపాడిన ఆసుపత్రి బసవతారకం అన్నారు. ఆరోజు ఎన్టీఆర్ ఎంతో మంచి ఉద్దేశ్యంతో స్థాపించిన ఈ ఆసుపత్రిని వంద రెట్లు పైకి తీసుకెళ్లిన ఘనత ఎమ్మెల్యే బాలక్రిష్ణకే దక్కుతుందన్నారు. ఓ వైపు రాజకీయాలు, ఇంకో వైపు సినిమాలతో బిజీగా ఉన్నప్పటికీ.. ఆయన క్యాన్సర్ ఆసుపత్రికి తగిన సమయాన్ని కేటాయిస్తూ.. ఎంతో మందికి సేవలందిస్తున్నారన్నారు. ఇక్కడ స్క్రీనింగ్ క్యాన్సర్ నిర్ధారణ అయిన వారికి హైదరాబాద్ లోని ఆసుపత్రిలో చికిత్సలు అందిస్తారని పరిటాల శ్రీరామ్ అన్నారు.

# ఆర్టీసీ డ్రైవర్, కండక్టర్ల పై దాడి

- రూరల్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు

**ధర్మవరం రూరల్ మార్చి 12 (సీమవార్త):** ఆర్టీసీ డ్రైవర్ ఖాజా హుస్సేన్, కండక్టర్ గీతాంజలి పై దాడి చేసిన ఘటన గొట్లూరు గ్రామం నందు చోటుచేసుకుంది. వివరాలకు వెళితే ధర్మవరం డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు ధర్మావరం నుండి అనంతపురం వెళుతూ గొట్లూరు గ్రామ సమీపంలోకి వెళ్లగానే ఆ గ్రామానికి చెందిన ఒక వ్యక్తి చనిపోవడంతో శవాన్ని మృతుని బంధువులు, గ్రామస్తులు రోడ్డులో శవాన్ని మోసుకుంటూ వెళుతున్నారు. రోడ్డుకు అడ్డంగా ఉన్నారని డ్రైవర్ కాజా విశాల్ హారన్ కొట్టడంతో, వారు కదలక పోవడంతో మరోసారి హారన్ కొట్టడంతో కోపగించుకున్న మృతుని బంధువులు, గ్రామస్తులు కొంతమంది ఆర్టీసీ బస్సును అడ్డగించి డ్రైవర్ కాజా హుస్సేన్ పై దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. అంతేకాకుండా కండక్టర్ గీతాంజలి సెల్లులో వీడియో తీస్తుండటంతో ఆమె పైన కూడా దాడి చేసి ఆమె సెల్ ఫోన్ ను పూర్తిగా పగలగొట్టారు. ప్రయాణికులు ఎంత ప్రయత్నం చేసినా వారి దాడిని ఆపలేకపోయారు. చివరకు కండక్టరు, డ్రైవరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందిన తర్వాత రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. డ్రైవరు కండక్టర్లు మాట్లాడుతూ తమకు దారి ఇవ్వాలన్న తలంపుతోనే హారన్ కొట్టడం జరిగిందని, అంతమాత్రానికే మాపై దాడి చేయడం ఎంతవరకు సమంజసమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తదుపరి డిపో మేనేజర్ సత్యనారాయణ ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని, వారిని పరామర్శించి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు. ఆర్టీసీ కండక్టర్ డ్రైవర్ల పైన దాడి చేసిన వారిని ఎటువంటి పరిస్థితుల్లో వదిలేది లేదని చట్ట ప్రకారం శిక్షించాలని డిపో మేనేజర్ తెలిపారు. అనంతరం ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు నాగార్జున రెడ్డి మాట్లాడుతూ ఇటువంటి సంఘటనలు జరగడం చాలా బాధాకరమని ప్రజలకు సేవ చేసే డ్రైవర్లు కండక్టర్లపై దాడులు చేస్తే సహించేది లేదని వారు స్పష్టం చేశారు. హారం కొట్టినంత మాత్రాన దాడి చేయడం పద్ధతి కాదని ఒక మహిళా కండక్టర్ పై కూడా దాడి చేయడం దారుణమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తరచూ ఇలాంటి ఘటనలు చేటు చేసుకుంటున్నాయని డ్రైవర్లకు కండక్టర్లకు ప్రభుత్వం మరింత రక్షణ, భద్రత కల్పించాలని వారు డిమాండ్ చేశారు. లేకపోతే ఆర్టీసీ ఉద్యోగుల ద్వారా పోరాటాలను సెల్ఫీ న్యాయం చేసేంతవరకు మా పోరాటాలు ఆపమని వారు మరోసారి పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఉద్యోగులు, అధికారులు, కార్మికులు పాల్గొన్నారు.





# విరివిగా విరాళాలిచ్చి ప్రజా పోరాటాలకు తోడ్పడండి

- సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్
- వెనుకబడిన రాయలసీమ ఉత్తరాంధ్ర అభివృద్ధి సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం పూర్తి చేయాలి.





**ధర్మవరం రూరల్ మార్చి 12 (సీమవార్త):** ధర్మవరం పట్టణంలోని ఇంటింటికి తిరుగుతూ విరాళాలు సేకరిస్తున్న సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్, నియోజకవర్గ కార్యదర్శి ముసుగు మధు, సిపిఐ పట్టణ కార్యదర్శి పూలశెట్టి రవికుమార్, సహాయ కార్యదర్శి ఎర్రంశెట్టి రమణ, చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు, వెంకట నారాయణ, వెంకట స్వామి, శ్రీనివాసులు, యువజన సంఘం జిల్లా కార్యదర్శి సకల రాజా, మహిళ సమైక్య లింగమ్మ, లలితమ్మ,ఈరమ్మ, సిపిఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్ మాట్లాడుతూ మన రాష్ట్ర సమగ్ర అభివృద్ధి కోసం పెండింగ్లో ఉన్న పోలవరం జాతీయ ప్రాజెక్టుతో సహా పెండింగ్ నీటిపారుదల ప్రాజెక్టుల నిర్మాణం కోసం పేదలకు గ్రామీణ ప్రాంతంలో మూడు సెంట్లు పట్టణ అభివృద్ధి ప్రాంతాలలో రెండు సెంట్లు చొప్పున ఇళ్ల స్థలాలు కేటాయించి ఒక్కో ఇంటి నిర్మాణానికి ఐదు లక్షలు చొప్పున మంజూరు చేయాలి. లేనిపక్షంలో ఇల్లు ఇచ్చే వరకు ఇంటి అద్దెను ప్రభుత్వమే భరించాలి. ఆంధ్రుల హక్కు విశాఖ ఉక్కు తెగ నమ్మాలన్న కేంద్ర ప్రభుత్వ యువజన విరమించుకోవాలి. మహిళలకు సంపూర్ణ రక్షణ కోసం యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాల కోసం విద్యా వైద్య రంగాల పెరుగుదలకు 14 ఏళ్లలోపు బాల బాలికలకు ఉచిత నిర్బంధ విద్య కోసం మెడికల్ మాఫియాలను అరికట్టి ప్రజారోగ్యాన్ని పరిరక్షించాలి.అని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

# జర్నలిస్టులకు ఉచిత కంటి పరీక్షలు అద్దాలు పంపిణీ

- 17 తేదీన అనంతపురం ప్రెస్ క్లబ్
- కంటి ఆపరేషన్లు ఉచితం
- .శ్రీ మీనాక్షమ్మ ఫౌండేషన్ రవికాంత్ రమణ సౌజన్యంతో కార్యక్రమం
- ...అనంతపురం సత్య సాయి జిల్లా ల లోనిజర్నలిస్టులందరూ రిజిస్ట్రేషన్ చేసుకోండిలి
- .... రాష్ట్ర అధ్యక్షులు...మచ్చా రామలింగారెడ్డి





**అనంతపురం మార్చి 13 సీమ వార్త.:** ఇటీవల కాలంలో వర్కింగ్ జర్నలిస్టులకు కంప్యూటర్ ప్రతిరోజు వార్తలు రూపంలో విపరీతంగా పని చేస్తుండడంతో పెద్ద ఎత్తున జర్నలిస్టులకు కంటి సమస్యలు వస్తున్నాయి వాటి సమస్యలు పరిష్కరించాలన్న లక్ష్యంతో సత్య సాయి, అనంతపురం జిల్లాలోని ఉమ్మడి అనంతపురం జిల్లాలోని వర్కింగ్ జర్నలిస్టుల అందరికి కంటి ఆరోగ్యం కొరకు ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ ఏపీ జర్నలిస్టు డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో శ్రీ మీనాక్షమ్మ ఫౌండేషన్ రవికాంత్ రమణ గారి సౌజన్యము సహకారంతో ఈ కార్యక్రమాన్ని ఈ నెల 17 వ తారీకున అనంతపురం నగరంలోని ప్రెస్ క్లబ్ నందు వర్కింగ్ జర్నలిస్టులకు వారి కుటుంబ సభ్యులకు ఉచిత కంటి పరీక్షల అద్దాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ ఏపీ జర్నలిస్ట్ డెవలప్మెంట్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు మచ్చా రామలింగారెడ్డి తెలిపారు వర్కింగ్ జర్నలిస్టుల తో పాటు వారి తల్లిదండ్రులు వారి పిల్లలు కూడా ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించడం జరుగుతుంది. అవసరమైతే కంటి అద్దాలు కంటి ఆపరేషన్లు సైతం ఉచితంగా చేయడం జరుగుతుందని జిల్లాలోని ప్రతి ఒక్క జర్నలిస్టు కుటుంబ సభ్యులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మచ్చా రామలింగారెడ్డి విజ్ఞప్తి చేశారు ఇటీవల కాలంలో జర్నలిస్టులు ఎక్కువగా కంప్యూటర్లు చూడడం వల్ల డెస్క్ జర్నలిస్టులు జర్నలిస్టులు అందరూ కంటి సమస్యలు బాధపడుతున్నారని వాటిని పరిష్కరించాలన్న లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని తీసుకున్నామని మచ్చ వివరించారు సత్య సాయి అనంతపురం జిల్లాలోనిఉమ్మడిఅనంతపురం జిల్లాలోని ధర్మవరం కదిరి పుట్టపర్తి పెనుకొండ మడకశిర రాప్తాడు సింగనమల కళ్యాణదుర్గం రాయదుర్గం తాడిపత్రి గుత్తి గుంతకల్ పామిడి అన్ని మండలాల్లో ఉన్నటువంటి జర్నలిస్టులు వారి కుటుంబ సభ్యులు అందరూ ఈ ఉచిత కంటి పరీక్షల్లో పాల్గొనవచ్చునని మచ్చ రామలింగారెడ్డి అన్నారు

ఉచిత కంటి పరీక్షలు చేసుకోవాలని ఆసక్తి ఉన్న జర్నలిస్టులు వారి కుటుంబ సభ్యులు ఈనెల 9తొమ్మిదవ తారీకు లోపు వారి పేర్లను నమోదు చేసుకోవాలని మచ్చ రామలింగారెడ్డి అన్నారు జిల్లాలోని రెండు జిల్లాల అనంత సత్యసాయి జిల్లాలోని వర్కింగ్ జర్నలిస్టులు ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు సీనియర్ జర్నలిస్టులు డెస్క్ జర్నలిస్టులు చిన్న పత్రికలు, ఫోటోగ్రాఫర్లు, కెమెరామెన్లు, యూట్యూబ్ జర్నలిస్టులు , అన్ని వర్గాల వర్కింగ్ జర్నలిస్టులు వారి పేర్లను నమోదు చేసుకుని వచ్చునని అన్నారు ఆసక్తి కలవారు ఈనెల15 తేదీ సాయంత్రం ఐదు గంటల లోపు వారి ఆధార్ కార్డు మీడియా కార్డు జిరాక్స్ కాపీలతో కుటుంబ సభ్యుల వివరాలతోఅనంతపురం నగరంలోని అంకుశం పత్రిక కార్యాలయం నందు అందజేసి వారి పేర్లను రిజిస్ట్రేషన్ చేసుకోవాలని మచ్చా రామలింగారెడ్డి విజ్ఞప్తి చేశారు

# బైపాస్ రోడ్డు నుండి సుధా క్రాస్ వరకు
# నాలుగు లేన్ల రహదారి అభివృద్ధికి రూ.90 కోట్లు

- ఎంపీ తుకారాం అభ్యర్థనకు స్పందిస్తూ, కేంద్ర రోడ్డు రవాణా మరియు జాతీయ రహదారుల మంత్రి నితిన్ గడ్కరీ



**బళ్లారి, మార్చి12సీమవార్త,:** నేషనల్ హైవే-67లోని బళ్లారి నగరం బైపాస్ నుండి సుధా క్రాస్ వరకు ఉన్న ప్రస్తుత రెండు లేన్ల రహదారిని నాలుగు లేన్ల రహదారిగా అభివృద్ధి చేయడానికి వెంటనే ఆమోదించబడింది. ప్రతిపాదిత పని కోసం కేంద్ర రోడ్డు రవాణా మరియు జాతీయ రహదారుల మంత్రి నితిన్ గడ్కరీ రూ. 90 కోట్ల గ్రాంట్‌ను మంజూరు చేస్తారని హామీ ఇచ్చారని బళ్లారి లోక్‌సభ నియోజకవర్గ సభ్యుడు ఇ. తుకారాం తెలిపారు. ప్రస్తుతం న్యూఢిల్లీలో జరుగుతున్న పార్లమెంటు సమావేశంలో పాల్గొంటున్న ఎంపీ గురువారం న్యూఢిల్లీలో కేంద్ర మంత్రిని కలిసి, తాను ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంలో జాతీయ రహదారుల అభివృద్ధి మరియు వంతెనల నిర్మాణం కోసం అభ్యర్థనను సమర్పించారు. ఈ విషయంలో "లోక్ ధ్వని" ఎంపీని ఫోన్‌లో సంప్రదించినప్పుడు, కేంద్ర రవాణా మంత్రి నా అభ్యర్థనకు సానుకూలంగా స్పందించి, రోడ్డు అభివృద్ధితో పాటు గుల్యం వంతెన నిర్మాణానికి అంగీకరించారు. సెంట్రల్ రోడ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫండ్ (CRIF) కింద గుల్యం వంతెన నిర్మాణానికి రూ. 60 కోట్ల గ్రాంట్ అందించడానికి చర్యలు తీసుకుంటామని కూడా ఆయన హామీ ఇచ్చారు. కేంద్ర రవాణా మంత్రి ఇచ్చిన హామీ కారణంగా, బళ్లారి నగరంలోని జాతీయ రహదారి-67లో ప్రస్తుతం పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీ మరియు రహదారికి ఎదురుగా ఉన్న మౌలిక సదుపాయాల కొరత శాశ్వతంగా తొలగిపోతుందని మరియు నగర ప్రజలకు సురక్షితమైన రోడ్డు రవాణా లభిస్తుందన్నారు. బళ్లారి మరియు విజయనగరం అనే ఈ రెండు జంట జిల్లాలు మన రాష్ట్రం మరియు పొరుగు రాష్ట్రాల పారిశ్రామిక వృద్ధి, పర్యాటక అభివృద్ధి మరియు కనెక్టివిటీకి అత్యంత ముఖ్యమైనవి. అయితే, ఇటీవలి రోజుల్లో, ఈ రహదారిపై ట్రాఫిక్ సమస్యలు రోజురోజుకూ పెరుగుతున్నాయి, దీనివల్ల ప్రజలకు చాలా అసౌకర్యం కలుగుతోంది. నేను మంత్రి ముందు గణాంకాలతో కూడిన వివరణాత్మక అభ్యర్థనను ఉంచాను మరియు ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం కనుగొనవలసిన అవసరాన్ని నొక్కి చెప్పాను. కేంద్ర మంత్రి నా అభ్యర్థనకు వెంటనే సానుకూలంగా స్పందించారని ఎంపీ తుకారాం తెలిపారు.

# రాబోయే తరాలకు
# మాజీ ముఖ్యమంత్రిజగన్ ఒక మార్గదర్శి.

- ఘనంగా వైయస్సార్ సిపి.ఆవిర్భావ దినోత్సవం వేడుకలు.
- వైయస్సార్ విగ్రహానికి ఘనంగా నివాళులర్పించిన ఇన్చార్జ్ ఈరలక్కప్ప.





**మడకశిర మార్చి 12 సీమ వార్త:** రాష్ట్రంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవించి నేటికీ 15 సంవత్సరాలు పూర్తి చేసుకున్న శు భ సందర్భంగా పట్టణంలో గురువారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్., ఈర లక్కప్ప రాష్ట్ర వైఎస్ఆర్సిపి సీఈసీ మెంబర్ సీనియర్ న్యాయవాది.వైసీ గోవర్దన్ రెడ్డి ల ఆధ్వర్యంలో పట్టణంలోని వైయస్సార్ సర్కిల్లోని వై.యస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సందర్భంగా జరిగిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి అలుపెరుగని పోరాట యోధుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో గత 15 ఏళ్ల క్రితం పురుడు పోసుకున్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అనేక ఒడిదుడుకులతో పోరాటాలతో ప్రజల మన్నాళ్ళతో నిరంతరం అధికారంలో ఉన్న ప్రతిపక్షంలో ఉన్న నిరంతరం రాష్ట్ర ప్రజానీకా సంక్షేమం కోసం నిరంతరం పోరాటాలు చేసిన పోరాట యోధుడు జగన్మోహన్ రెడ్డి అని వారు తెలిపారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని నామరూపాలు లేకుండా చేయాలని దురుద్దేశంతో అప్పటి పాలక ప్రభుత్వం అనేక అవరోధాలు అడ్డంకులుసృష్టించిన అలుపెరుగని పోరాట యోధుడుగా నిరంతరం ప్రజాసేవన కోసం ప్రజల అభివృద్ధి కోసం ప్రతిపక్షనేతగా నిరంతరం పోరాటం చేసి. తన పాదయాత్ర ద్వారా ప్రజలను చైతన్యం చేసి ప్రజల్లో వారి అభిమానాన్ని పొంది అధికారంలోకి వచ్చిన తర్వాత ఐదేళ్ల కాలంలోవైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ హాయంలో ప్రపంచ దేశాల్లోనూ ఎక్కడ లేనటువంటి.అన్ని వర్గాల ప్రజలకుఅనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు రూపకల్పన చేసిన మహోన్నతమైన వ్యక్తి మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అని వారు ఈ సందర్భంగా కొనియాడారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక ప్రజా వ్యతిరేక కార్యక్రమాలను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు శ్రేణులు ఐకమత్యంగా ఉంటూ పోరాటాలు చేసి ప్రజలకు వివరించడంతోపాటు రాబోయే రోజుల్లో ప్రజానాయకుడు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రి చేసేంతవరకు మనమందరం నిరంతరం కృషి చేయాలని వారి సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ రాష్ట్ర వక్లిక సంఘం నాయకుడు రంగయ్య గౌడ్. మడకశిర నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగభూషణ్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి ,రామిరెడ్డి, నాగరాజు, సత్యనారాయణ, తిమ్మారెడ్డి, రంగనాథ్, శేషాద్రి, నరసింహప్ప ,సికందర్ ,,సుధాకర్, మల్లికార్జున, కవిత ,శ్రీరాములు, సతీష్, గోపీనాథ్, మధు ,తదితరులు పాల్గొన్నారు.

## పదిలో విద్యార్థులు మంచి ఫలితాలు లక్ష్యం కావాలి .......

- విద్యార్థులకు పరీక్ష అట్టలు పెన్నులు వితరణ చేసిన మానవతా స్వచ్ఛంద సేవసంస్థ ప్రతినిధులు.......





**నంబులపూలకుంట: మార్చి 12 (సీమ వార్త):** మండలకేంద్రంలోని ఈనెల 16 నుంచి జరగనున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు రాసే విద్యార్థులకు అట్టలు, పెన్నులు నంబులపుల కుంటలోని మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధులు చైర్మన్ మహేశ్వర్ రెడ్డి, అధ్యక్షులు దండే రవిశంకర్, సీఎం గంగిరెడ్డి లు గురువారం వితరణ చేశారు. ఎన్ పి కుంట ఉన్నత పాఠశాలలో 70 మందికి, కస్తూరిబా పాఠశాలలో 39 మంది బాలికలకు,నాగార్జున పాఠశాలలో చదివే విద్యార్థులకు అవసరమయ్యే పెన్నులు, అట్టలను పంపిణీ చేశారు. మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధులు ఈ సందర్భంగా మాట్లాడుతూ పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు రాసే విద్యార్థులు కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించినట్లయితే మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా మొదటి, రెండవ, మూడవ నగదు 5000 వేల రూపాయలు బహుమతులు కూడా అందజేయనున్నట్లు తెలిపారు. వీటిని దృష్టిలో పెట్టుకొనిపరీక్షలు చక్కగా రాసి మంచి ఫలితాలు చదివించి ఉన్నత చదువులకు ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం మోహన్ రెడ్డి ఉపాధ్యాయులు శివయ్య, శంకర్ రెడ్డి, వెంకటరామిరెడ్డి, గోవర్ధన్ రెడ్డి,పావని, శోభ తదితరులు పాల్గొన్నారు.

## మార్చి 14న జాతీయ లోక్ అదాలత్



**బళ్లారి మార్చి12 సీమవార్త:** నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ మరియు స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆదేశాల మేరకు, జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ మార్చి 14న ఉదయం 10 గంటలకు నగరంలోని తాలూర్ రోడ్‌లోని కొత్త జిల్లా కోర్టు సముదాయంలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనుంది. బళ్లారి మరియు విజయనగరం జిల్లాల్లోని మొత్తం 31 కోర్టులలో జాతీయ లోక్ అదాలత్ ద్వారా ప్రజలు తమ ప్రీ-లిటిగేషన్, రాజీపడే క్రిమినల్ కేసులు, చెక్ కేసులు, బ్యాంకు కేసులు, మోటారు వాహన ప్రమాద పరిహార ట్రిబ్యునల్ కేసులు, వైవాహిక మరియు కుటుంబ కేసులు, సివిల్ కేసులు మరియు ఇతర రాజీపడే కేసులను త్వరగా పరిష్కరించుకుని ఉపశమనం పొందడానికి ఇది ఒక సువర్ణావకాశం.

ప్రజలు మరియు పార్టీలు దీనిని సద్వినియోగం చేసుకుని తమ వివాదాలను ముగించుకోవచ్చు. జాతీయ లోక్ అదాలత్‌లో భాగంగా, బళ్లారి మరియు విజయనగరం జిల్లాల్లోని 31 కోర్టులలో ప్రతిరోజూ ప్రీ-ట్రయల్ విచారణలు జరుగుతున్నాయి. ప్రజలు ప్రీ-ట్రయల్ విచారణలను సద్వినియోగం చేసుకోవాలి. మరిన్ని వివరాల కోసం జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీని సంప్రదించండి లేదా 08392-278077 మరియు హెల్ప్ లైన్ నంబర్ 15100 కు కాల్ చేయవచ్చు. ప్రజలు, న్యాయవాదులు దీనిని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి మరియు జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ చైర్మన్ కూడా అయిన కె.జి. శాంతి తెలిపారు..


## బళ్లారి కనకదుర్గమ్మ ఆలయం హుండీ లెక్కింపు: అధికారుల సమక్షంలో లెక్కింపు కార్యం



**బళ్లారి మార్చి 12సీమవార్త:** నగరంలోని శ్రీ కనకదుర్గమ్మ ఆలయం హుండీని అధికారుల సమక్షంలో తెరిచి,అందులోని డబ్బు, బంగారు,వెండి ఆభరణాలు నిబంధనల ప్రకారం లెక్కింపు కార్యాన్ని చేపట్టారు. రాష్ట్ర హిందూ ధర్మా దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ ఆదేశాల మేరకు గురువారం ఉదయం 10.30 గంటల ప్రాంతంలో ఆలయ హుండీని తెరిచారు. తహశీల్దార్ గ్రేడ్-2, ఆలయ కార్యనిర్వాహక అధికారి, రెవెన్యూ శాఖ సిబ్బంది, బ్యాంకు సిబ్బంది, పోలీసు సిబ్బంది మరియు ఆలయ సిబ్బంది సమక్షంలో అసిస్టెంట్ కమిషనర్ మరియు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ పర్యవేక్షణలో హుండీ లెక్కింపు ప్రక్రియ జరిగింది. వీడియో రికార్డింగ్‌తో మొత్తం ప్రక్రియ పారదర్శకంగా జరిగింది మరియు మత దేవాదాయ శాఖ కమిషనర్ ఇచ్చిన మార్గదర్శకాల ప్రకారం చర్యలు తీసుకున్నారు. హుండీలో సేకరించిన మొత్తాన్ని లెక్కించిన తర్వాత, దానిని ఆలయ పొదుపు ఖాతాలో జమ చేయడానికి బ్యాంకు అధికారులకు అప్పగించినట్లు అధికారులు తెలిపారు.
ఈ సమయంలో గాంధీనగర్ పోలీస్ స్టేషన్ సిబ్బంది బందోబస్తు ఏర్పరిచారు.

## ఎన్ఎంఎంఎస్ లో సత్తా చాటిన సానిపల్లి విద్యార్థులు

...విద్యార్థులను అభినందించిన ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు




**జిల్లా బ్యూరో పుట్టపర్తి మార్చి12 (సీమవార్త) :-** నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్షిప్ (ఎన్ఎంఎంఎస్) ఉపకార వేతనానికి రొద్దం మండలంలోని సానిపల్లి గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు ఎంపికైనట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆంజనేయులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 3న రాష్ట్రవ్యాప్తంగా ఎన్ఎంఎంఎస్ పరీక్ష జరిగిందన్నారు.పాఠశాల నుంచి 8 మంది విద్యార్థులు హాజరుకాగా వీరిలో పి.హిమశ్రీ, కె.సంధ్య, కె.వీగేష్ అను ముగ్గురు విద్యార్థులు ఉపకార వేతనానికి అర్హత సాధించినట్లు పేర్కొన్నారు. ఎంపికైన వారికి కేంద్ర ప్రభుత్వం ఐదేళ్లపాటు ఏడాదికి 12 వేల రూపాయలు నగదు వారి ఖాతాలకు జమ చేస్తుందన్నారు. ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పాఠశాల కమిటీ సభ్యులు శుభాకాంక్షలు తెలిపి అభినందించారు.

## దశదిన కార్యక్రమంలో పాల్గొన్న మహేష్ నాయుడు,గుట్ట బాబు





**టి సుండుపల్లె మార్చి 12 సీమ వార్త :**మండల పరిధిలోని దిగువపల్లె చింతలయ్య గారి చెందిన మాలేపాటి దామోదర్ నాయుడు తల్లి మాలేపాటి మల్లమ్మ చిత్రపటానికి నివాళులర్పించిన రాష్ట్ర కార్యదర్శి చప్పిడి మహేష్ నాయుడు,గురిగింజ కుంట శివప్రసాద్ నాయుడు(గుట్ట బాబు)ఈ కార్యక్రమంలో శివకుమార్ నాయుడు,నాగసుబ్బయ్య రాజన్న నాయుడు, జనసేన నాయకులు రామా శ్రీనివాస్, రెడ్డి శేఖర్ రాజు, సుబ్బరామప్ప నాయుడు, వెంకటేశ్వర్ నాయుడు, సత్యం నాయుడు, సురేష్ నాయుడు మాలేపాటి హేమ సుందర్ నాయుడు,రాయుడు,రెడ్డి మల్లప్ప నాయుడు, శ్రీరాములు నాయుడు, రవిశంకర్ గౌడ్ ,యూనియన్ భాష, చంద్రమోహన్ పాల్గొన్నారు.

## గర్భాశయ క్యాన్సర్ నుండి ముందస్తు చర్యలు తప్పనిసరి



**టి సుండుపల్లె, మార్చి 12 సీమ వార్త :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమంలో భాగంగా ఉచిత హెచ్ పివి వ్యాక్సిన్ 14-15 సం" మధ్య వయస్సు బాలికలు పొందాలని, మహిళల్లో వచ్చే గర్భాశయముఖద్వార క్యాన్సర్ నుండి ముందస్తు రక్షణ పొందాలని రాయవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది విజ్ఞప్తి చేశారు. హెచ్ పివి వ్యాక్సిన్ పొందడానికి అర్హులైన 14 సంవత్సరాల వయస్సు నిండిన,15 సంవత్సరాల వయస్సు లోపు ఉన్న బాలికల తల్లి,తండ్రులు, కుటుంబ సభ్యులకు హెచ్ పివి వ్యాక్సినేషన్ గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రూబీన, ఏం పి ఇ హెచ్ ఒ వీర నారాయణ,స్టాఫ్ నర్స్ హేమ, సి హెచ్ ఒ లు ప్రేమలత,సాల్మన్యం,ఎ ఎన్ ఏం లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

## హరిగినధోనీ తాగునీటి ట్యాంక్ నిర్మాణం చేపడతామని డీసీ హామీ: ఏఐయూటీయూసీ నాయకుల.హర్షం



**బళ్లారి, మార్చి 12 సీమ వార్త:** హరగినదోని గ్రామంలో తాగునీటి ట్యాంక్ నిర్మాణం కోరుతూ ప్రతిఘటన వ్యక్తం చేసిన నేపథ్యంలో డీసీని కలిశారు. డీసీ సంబంధిత అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి అన్ని డిమాండ్లను తెలియజేశారు.
ఏఐయూటీయూసీ జిల్లా అధ్యక్షుడు ఎ. దేవదాస్ మాట్లాడుతూ, తాము పూర్తిగా చర్చించామని, ఈసారి కేఎంఈఆర్సీ డబ్బుతో మొదటి ప్రాధాన్యతగా ట్యాంక్ నిర్మిస్తామని, ఒకరోజు గ్రామానికి వస్తామని హామీ ఇచ్చామని చెప్పారు. ఇతర డిమాండ్ల గురించి మాట్లాడుతూ, పూర్తిగా నిరాశ్రయులైన, భూమిలేని వారికి మొదటి ప్రాధాన్యతగా ఇళ్లు నిర్మించేందుకు చర్యలు తీసుకుంటామని, భూమిని ఇప్పటికే గుర్తించామని చెప్పారు. కార్మికులకు పని, మహిళలకు నైపుణ్యం కలిగిన పని అనే అంశంపై సమావేశం నిర్వహించి, కార్యాచరణ ప్రణాళికను రూపొందిస్తామని కూడా ఆయన హామీ ఇచ్చారు. గ్రామం చుట్టూ ఉన్న పరిశ్రమల వల్ల కలిగే వాయు కాలుష్యాన్ని కాలుష్య నియంత్రణ అధికారులతో వెంటనే చర్చించి, చర్యలు తీసుకోవాలని వారిని ఆదేశిస్తానని కూడా ఆయన చెప్పారు. బెళగల్ గ్రామంలో నిర్మించిన ఆసుపత్రి ప్రారంభానికి సంబంధించి జిల్లా వైద్య అధికారులతో కూడా ఆయన మాట్లాడి, ప్రాథమిక సౌకర్యాలు మరియు సిబ్బందిని అందించడానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈరోజు, ప్రతినిధి బృందంలో మైనింగ్ ఎన్విరాన్‌మెంట్ మరియు పీపుల్స్ స్ట్రగుల్ కమిటీ రాష్ట్ర సమన్వయకర్త డి. నాగలక్ష్మి, రాష్ట్ర కమిటీ సభ్యుడు ఆర్. సోమశేఖర్ గౌడ్, గ్రామ మాజీ ఉపాధ్యక్షుడు, మాజీ పంచాయతీ అధ్యక్షురాలు లక్ష్మి, ఎగ్గె శివరామ, అల్దల్లి రమేష్, యాంకారెడ్డి మరియు గౌరవనీయ జిల్లా కమిషనర్‌ను కలిసిన ఇతర నాయకులు ఉన్నారు.

## వైయస్సార్సీపి 16వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా అన్నదాన ఏర్పాటు



**మడకశిర మార్చి 12 సీమ వార్త** వైఎస్ఆర్సిపి 16వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని ఆమిదాల గొంది వెంకటేశ్వర వృద్ధాశ్రమంలో గురువారం అన్నదాన కార్యక్రమం నిర్వహించడమైనది. ఈ కార్యక్రమంలో న్యాయవాది అశ్వత నారాయణ, గుడిబండ జిల్లా పరిషత్ సభ్యులు డిఎన్ భూతరాజు , మధు, ఆన్సర్, అంజన్ ,సుధీర్ సర్పంచులు కరియన్న, సీనియర్ నాయకుల తిమ్మప్ప ,రవీంద్రారెడ్డి, జగన్నాథ్ రెడ్డి ,మాలప్ప సనావుల్లా మండల కార్యదర్శి సుధాకర్ శేఖర్ గోవర్ధన్ వేణు వెంకటేష్ మారుతి ,చిరు హనుమంతు ,నరసింహ స్వామి తదితర ముఖ్య నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## వెయ్యి కొట్టు సిలిండర్ పట్టు..!!

-మొదటిపేజీ తరువాయి

గ్యాస్ బాయ్ రూ.1960 వసూలు చేస్తున్నా అడిగే నాథుడు లేదు.అదే విధంగా ప్రస్తుత పరిస్థితి సిలెండర్ దొరకడం కష్టమనే విషప్రచారాన్ని అధికం చేసి వినియోగదారుడు. నుండి ప్రస్తుతం అదనంగా మరో రూ.100 వసూలు చేస్తున్నారు.నిర్ణీత ధరకంటె అదనంగా డబ్బులు చెల్లించరాదని అధికారులు అడపా దడపా ప్రకటనలో పేర్కొంటున్నారు.అయితే ఈ నిలువు దోపిడే ఏనాడు ఆగలేదు.ఒక్కో గ్యాస్ బాయ్ రోజుకు రూ.5000 లు వినియోగదారుడు నుండి దోచుకుంటున్నారు.ఈ విషయం తెలిసినా అధికారులు ఈ విషయంలో గట్టి చర్యలు తీసుకోవడం లేదు.ఎవరైనా ఈ దోపిడీని గురించి ప్రస్తావిస్తే పిచ్చివాడిని చూసినట్లు చూస్తున్నారు.పౌరసరఫరాలు, రెవెన్యూ శాఖ అధికారులకు ఈ దోపిడీలో వాటా ఉందని బహిరంగంగా ప్రజలు చెప్పుకుంటున్నారు .కాగా ఒక్క అధికార కూడా ఇంత పెద్ద దోపిడీని నియంత్రించేందుకు కనీస చర్యలు తీసుకోవడం లేదు.ఇరాన్, ఇజ్రాయిల్ యుద్ధం పుణ్యమా అక్కడ జరిగే అనర్థాల కంటే అధికంగా మన రాష్ట్రంలో ఆర్థిక అనర్థాలు చోటుచేసుకుంటున్నాయి.ఈ పరిస్థితులు నేపథ్యంలో ప్రభుత్వం ఈ దోపిడీ నియంత్రణకు అర్హులైన లబ్ధిదాస్తుడుకు న్యాయబద్ధంగా సిలెండర్ అందచేసేందుకు ప్రత్యేక యంత్రాంగాన్ని కొంతకాలం నియమించాలని ప్రజలు కోరుతున్నారు.కాగా కొందరు అవసరం లేకున్నా గోడౌన్ లో సిలెండర్ తీసుకుని వ్యాపారులకు రూ.1500 ప్రకారం అమ్మకం చేస్తున్నారు.కొందరు హోటల్ యజమానులు సిలెండర్ బూచి చూపి హోటల్ ఆహారపదార్థాల ధరలు పెంచారు.సిలిండర్ ధర దిగువచ్చునా అందరికీ అందుబాటులోకి వచ్చినా ఇంక ఎప్పటికీ ఈ ధరలు దిగివచ్చే అవకాశాలు ఉండవు.ఈ రూపంలో కూడా వినియోగదారుడు నిలువుదోపిడీకి గురి అవుతున్నారు. తక్షణ చర్యలు ప్రభుత్వం తీసుకోకుంటే అనేక అనర్థాలు చోటుచేసుకునే ప్రమాదం ఉంది.

## హార్టికల్చర్ హబ్‌తో... సీమ వైపు ప్రపంచం దృష్టి..!!

-మొదటిపేజీ తరువాయి

అందించామన్నారు. ఇందులో సగానికి పైగా మైనార్టీలకు సాయం అందిందన్నారు. రాష్ట్రం ఆర్థికంగా కష్టాల్లో ఉన్నప్పటికీ కూడా పేదల ఆరోగ్యం విషయంలో ముఖ్యమంత్రి ఎంత ఖర్చైనా చేసేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడమే కాకుండా అనంతపురం జిల్లాకు అత్యంత కీలకమైన హంద్రీనీవా కాలువను రికార్డ్ సమయంలో వెడల్పు చేసి శ్రీశైలం నుంచి ఈసారి 50 టీఎంసీల నీటిని తీసుకున్నామన్నారు. ముఖ్యంగా రాయలసీమను ప్రపంచంలోనే ఒక ప్రత్యేక గుర్తింపు వచ్చే విధంగా లక్ష కోట్లతో గ్లోబల్ హార్టీకల్చర్ హబ్ గా మార్చబోతున్నారని.. ఇది రాయలసీమపై ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఉన్న ప్రేమకు నిదర్శనమన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో పెద్ద ఎత్తున పెట్టుబడులు వస్తున్నాయని లక్షలాదిమందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నట్లు చెప్పారు. అర్బన్ నియోజకవర్గంలో ఇప్పటికే 130కోట్లతో అభివృద్ధి పనులు చేశామని.. ఇటీవల అసెంబ్లీలో మరింత అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడానికి మరింత నిధులకు ఆమోదం లభించిందని.. త్వరలోనే ఈ పనులు కూడా చేపడుతామని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నగర అధ్యక్షుడు సుధాకర్ యాదవ్, ప్రధాన కార్యదర్శి ఫిరోజ్ అహ్మద్, కార్పొరేషన్ డైరెక్టర్లు పి ఎల్ ఎన్ మూర్తి, పోతుల లక్ష్మీనరసింహులు, క్లస్టర్ ఇంచార్జ్ లు కాయగూరల శ్రీధర్, గోపాల్ గౌడ్, టిడిపి జిల్లా కార్యదర్శి కంఠాదేవి టిడిపి నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కోసం.....కమిట్మెంట్...
## కన్విన్స్.. కో ఆపరేట్..!!

-మొదటిపేజీ తరువాయి

శాఖలకు సంబంధించిన అంశంగా కాకుండా జిల్లా కలెక్టర్లు కూడా బాధ్యతగా తీసుకోవాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దిశా నిర్దేశం చేశారు. ఈ మేరకు పెట్టుబడులు రాబట్టుకునేలా సమావేశాలు నిర్వహించాలని కలెక్టర్లను ఆదేశించారు. జిల్లాల్లో పెట్టుబడులను రాబట్టేలా కలెక్టర్లు కమిట్మెంట్‌తో పెట్టుబడిదారులను అన్వేషించి... పెట్టుబడులు పెట్టేందుకు కన్విన్స్ చేసి... ముందుకు వచ్చిన వారికి పూర్తిగా కో-ఆపరేట్ చేయాలంటూ జిల్లా కలెక్టర్లకు 3జ ఫార్ములాను సీఎం చంద్రబాబు నిర్దేశించారు. 6వ జిల్లా కలెక్టర్ల సమావేశం రెండో రోజున ముఖ్యమంత్రి వివిధ అంశాలపై సమీక్షించారు. పెట్టుబడి, టూరిజం శాఖలపై జరిగిన చర్చలో సీఎం కీలకాంశాలు ప్రస్తావనకు వచ్చాయి. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ..."రాష్ట్రానికి వచ్చిన పెట్టుబడులను వేగంగా గ్రౌండ్ అయ్యేలా చర్యలు చేపట్టాలి. పెట్టుబడులను ఆకర్షించేలా జిల్లా కలెక్టర్లు ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలి. పెట్టుబడులు వస్తే... స్థానికంగా యువతకు ఉపాధి, ప్రజల తలసరి ఆదాయం పెరుగుతాయి. విశాఖ, అమరావతి, తిరుపతి ప్రాంతాలను ఎకనామిక్ రీజియన్ డెవలప్మెంట్ పేరుతో అభివృద్ధి చేస్తున్నాం. విశాఖ రీజిజయన్ కు పరిశ్రమల శాఖ కార్యదర్శి యువరాజ్, అమరావతికి పురపాలక శాఖ ముఖ్యకార్యదర్శి సురేశ్, తిరుపతి రీజియన్ కు ముఖేష్ కుమార్ మీనా బాధ్యత వహిస్తారు. రీజియన్ల వారీగా పరిశ్రమలు, పెట్టుబడులు, ఆయా ప్రాంతాల ఆర్థికాభివృద్ధి బాధ్యతను ఈ అధికారులు తీసుకుంటారని అన్నారు..

**పెట్టుబడులపై జిల్లాల్లోనూ సమావేశాలు పెట్టాలి**


"పెట్టుబడులపై జిల్లాల్లో కూడా సమావేశాలు నిర్వహించాలి. పెట్టుబడులు రాబట్టేందుకు కలెక్టర్లు చొరవ తీసుకోవాలి. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానంపై జిల్లాల వారీగా ర్యాంకులిస్తాం. 2019-24లో రాష్ట్రానికి పెట్టుబడులు పెట్టడానికి ఎవ్వరూ ముందుకు రాలేదు. అమర్ రాజా కంపెనీ తిరుపతిలో కార్పోరేట్ ఆఫీస్ పెట్టింది... వారినీ గత పాలకులు పారిపోయేలా చేశారు. 2014-19లో పరిశ్రమలకు ఇచ్చిన భూములను గత ప్రభుత్వం వేరే అవసరాలకు వాడేసింది. ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు ఏపీని బెంగళూరుకు పోటీగా తీర్చిదిద్దాం. మోస్ట్ లివబుల్ సిటీగా హైదరాబాద్ ను తీర్చిదిద్దాం... ఎకో సిస్టం కల్పించాం. ఇప్పుడు ఆ ఫలితాలు హైదరాబాద్ అనుభవిస్తోంది. ఇప్పుడు రాష్ట్రం మొత్తం అదే తరహా ఎకో సిస్టం ఏర్పాటు చేస్తున్నాం. ఏదైనా జిల్లాల్లో పరిశ్రమలు రాకుంటే ఆ జిల్లాల్లో టూరిజం ప్రమోట్ చేయాలి... లేదా ఐటీని ప్రమోట్ చేయాలి... ఎంఎస్ఎంఈలు ప్రమోట్ చేయాలి.. అగ్రికల్చర్ ప్రమోట్ చేయాలి. ఇలా ఏదో ఒక రంగంలో ఆయా జిల్లాలకున్న ప్రత్యేకతలను, అనుకూలతలను దృష్టిలో పెట్టుకుని ఆయా రంగాల్లో అభివృద్ధి చేయాలి. జిల్లాలకున్న అడ్వాంటేజీలను ప్రమోట్ చేసి పెట్టుబడులను ఆకర్షించాలి. పెట్టుబడులు పెట్టేవారందరూ తమ దగ్గరకే రావాలని జిల్లా కలెక్టర్లు... మంత్రులు అనుకోకూడదు. పెట్టుబడులు పెట్టే వారెవరో గుర్తించి వారిని కలెక్టర్లు, మంత్రులు సంప్రదించే పరిస్థితి రావాలి. ఇదే విధంగా హైదరాబాద్ ను ప్రమోట్ చేయడం వల్లే ఖ్యాతి వచ్చింది. జిల్లాల్లో వచ్చిన పెట్టుబడులు, ఉద్యోగాలు, తలసరి ఆదాయం ఎంతమేర పెంచాం అన్నదానిపై జిల్లా కలెక్టర్లు దృష్టి పెట్టాలి. తదుపరి సమావేశం నుంచి ఏ జిల్లా కలెక్టర్ ఎంతమేర పరిశ్రమల్ని ప్రోత్సహించారన్న దానిపై సమీక్షిస్తాం. పోర్టులు, ఎయిర్ పోర్టులు, రైల్వే లాంటి ఇన్ఫ్రా ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి పెట్టాలి. హిందుపూర్ సమీపంలో ఎలక్ట్రానిక్స్ సిటీని ఏర్పాటు చేయాలని ఆలోచన చేస్తున్నాం."అని సీఎం చంద్రబాబు చెప్పారు.

ఆతిథ్య రంగంలో అభివృద్ధికి ఆస్కారం

"ఏపీలో ఆతిథ్య రంగానికి పెద్ద ఎత్తున అవకాశాలు ఉన్నాయి. అందుకే పర్యాటకానికి పారిశ్రామిక హోదాను కల్పించాం. ఏమీ లేని ప్రాంతాల్లోనే కొన్ని దేశాల్లో టూరిజం అభివృద్ధి చేస్తున్నారు. ఏపీలో అనేక చరిత్రాత్మక ప్రాంతాలు.. ఎన్నో పుణ్యక్షేత్రాలు ఉన్నాయి. వాటిని అభివృద్ధి చేసే అంశంపై ఫోకస్ పెట్టాలి. పురాతన కట్టడాలు చాలా ఉన్నాయి.. ఈ సమావేశంలో మంత్రులు, వివిధ శాఖల ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్లు పాల్గొన్నారు.

## లింగ వివక్షత తల్లితోనే మొదలవుతుంది; మల్లికా ఘంటి ఆవేదన

**బళ్లారి, మార్చ్ 12 సీమవార్త :** సమాజంలో పురుషులకు సాంస్కృతిక మనస్సు ఉండాలి, మంచి చేసే సంస్కృతి రావాలి. లింగ వివక్షత ఇంట్లో తల్లితోనే మొదలవుతుంది. ఇంటి పని స్త్రీలు మాత్రమే చేయాలని సమాజంలో నియమాలు విధించాము. ఇది ఆగిపోవాలి. స్త్రీ, పురుషుల మధ్య వివక్ష లేకుండా ఇంటి పని సమానంగా చేయాలి అని హంపి విశ్వవిద్యాలయం రిటైర్డ్ వైస్ ఛాన్సలర్ మల్లికా ఘంటి ఆవేదన వ్యక్తం చేశారు.నగరంలోని ఫస్ట్ గ్రేడ్ కళాశాల లో గురువారం నిర్వహించిన మహిళా దినోత్సవ వారోత్సవ కార్యక్రమం ముగింపు కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ 1975లో క్లారా జీంట్కెన్ అనే మహిళ మహిళా దినోత్సవాన్ని ప్రారంభించిందని చెప్పారు. అప్పటి నుండి, మనమంతా ప్రతి సంవత్సరం మార్చి నెలలో మహిళా దినోత్సవాన్ని జరుపుకుంటున్నాము. బళ్లారిలోని మహిళా ఫస్ట్ గ్రేడ్ కళాశాలలో వారం రోజుల పాటు కార్యక్రమం నిర్వహించడం చాలా గర్వకారణం ప్రారంభ కార్యక్రమాన్ని ఒక పౌర కార్యకర్త ప్రారంభించారని, ఇది ఆదర్శప్రాయమైన పని అని చెప్పారు. పౌర సేవకులు లేని సమాజాన్ని ఊహించలేమని, నేటి కాలంలో, మహిళలు ఏమి కోరుకుంటున్నారో ఎవరూ అడగరు.వారు దానిని మనకు ఇచ్చారు. మనం ఏమి కోరుకుంటున్నామో మనం పొందాలి. దీనిని పరిష్కరించాలి. మతపరంగా కూడా మహిళలను చీకటిలో ఉంచడం పట్ల ఆమె విచారం వ్యక్తం చేశారు.



పురుషాధిక్య సమాజంలో, వేదిక డయా కూడా వారి ఎత్తు ప్రకారం తయారు చేయబడుతుంది. ఇది మహిళా కళాశాల, కాబట్టి ప్రిన్సిపాల్ దానిని మహిళల ఎత్తు ప్రకారం తయారు చేస్తారు. లేకపోతే, నేను ప్రేక్షకులకు కనిపించను. దీనిని కూడా పురుషాధిక్యంగా భావిస్తారని ఆయన చమత్కరించారు. కుటుంబంలో మరియు సమాజంలో మహిళలను బలహీనులు మరియు నిస్సహాయులు అని పిలుస్తారు, కానీ నేడు మహిళలు వ్యోమగాములు మరియు వ్యోమగాములుగా మారడంలో విజయం సాధించారు. మహిళలు పురుషుల రక్షణలో లేరు, కానీ వారు అందరికీ రక్షణ కల్పించేవారు. కుటుంబంలో కొడుకు లేకపోయినా, అది పట్టింపు లేదు. ఆడపిల్లకు త్వరగా వివాహం చేయడం అత్యంత ముఖ్యమైన బాధ్యత అని తల్లిదండ్రులు భావించే మనస్తత్వం నుండి మహిళలు బయటకు రావాలన్నారు.

# భానుడి భగభగ.. మీటర్లు గిరగిర..

**దంచికొడుతున్న సూర్యుడు**
**మార్చి మొదట్లోనే 38 డిగ్రీల ఉష్ణోగ్రతలు**
**తీవ్రమవుతున్న ఎండలు.. తిరుగుతున్న మీటర్లు**
**ఉమ్మడి జిల్లాలో పెరిగిన విద్యుత్ వినియోగం**
**రోజూ 19.38 మిలియన్ యూనిట్ల వాడకం**
**రానున్న రోజుల్లో మరింత పెరిగే అవకాశం**

**ఖలీల్‌వాడి/కామారెడ్డి :** వేసవి ఆరంభంలోనే ఎండలు దంచికొడుతున్నాయి. 38 డిగ్రీల దాకా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. దీంతో ఒక్కసారిగా విద్యుత్ వినియోగం పెరగడంతో మీటర్లు గిరగిరా తిరుగుతున్నాయి. ఉమ్మడి జిల్లాలో రోజురోజుకూ కరెంట్ వాడకం భారీగా పెరుగుతున్నది. రోజుకు సగటున 19.38 మిలియన్ యూనిట్ల విద్యుత్ వినియోగిస్తున్నట్లు అధికారిక లెక్కలు చెబుతున్నాయి. వేసవి ఆరంభంలోనే ఇలా ఉంటే, ఏప్రిల్, మే మాసాల్లో ఎండల తీవ్రత, కరెంట్ వినియోగం ఏ స్థాయికి చేరుతుందోనన్న ఆందోళన వ్యక్తమవుతున్నది. నిజామాబాద్ జిల్లాలో గృహ కనెక్షన్లు 5.52 లక్షలు, 1.90 లక్షల వ్యవసాయ, 94 వేల వాణిజ్య కనెక్షన్లు కలుపుకుని మొత్తం 8.41 లక్షల విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయి. ఇప్పుడే విద్యుత్ వినియోగం ఇంతలా పెరుగుతున్న తరుణంలో వచ్చే రోజుల్లో కోతలు మొదలయ్యే అవకాశముందని భావిస్తున్నారు.

**నిజామాబాద్‌లో 12 ఎం.యూ. వాడకం**

ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో కొద్దిరోజులుగా ఎండలు దంచి కొడుతున్నాయి. సగటున 37-38 డిగ్రీల దాకా పగటి ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. మరోవైపు, వరి పొలాలు ప్రస్తుతం పొట్ట దశలో ఉండడంతో నీరు అధికంగా పెట్టాల్సి వస్తున్నది. అటు కూలర్లు, ఏసీలు ఆన్ కావడం, ఇటు



వ్యవసాయ పంపుసెట్ల వాడకం పెరగడంతో విద్యుత్ వినియోగం ఒక్కసారిగా పెరిగి పోయింది. నిజామాబాద్ జిల్లాలో రోజూ సరాసరి 12 మిలియన్ యూనిట్ల విద్యుత్ వినియోగం అవుతున్నట్లు ఆ శాఖ అధికారులు చెబుతున్నారు. గత నెల 25న 1,018 మిలియన్ యూనిట్ల మేర వినియోగిస్తే, అదే గత వారం (మార్చి 4వ తేదీన) 1,258 మిలియన్ యూనిట్లకు విద్యుత్ వినియోగం పెరిగింది. అంటే వారం వ్యవధిలోనే 2.40 మిలియన్ యూనిట్ల మేర వినియోగం పెరగడం గమనార్హం. జనవరిలో వినియోగించిన కరెంట్ కంటే ఫిబ్రవరిలో 8.91 మి.యూనిట్ల మేర పెరిగింది.

**కామారెడ్డిలో..**

కామారెడ్డి జిల్లాలోనూ విద్యుత్ వినియోగం పెరిగి పోయింది. ప్రతి రోజూ 7.38 మిలియన్ యూనిట్లు ఖర్చవుతున్నది. ఇందులో వ్యవసాయానికి అత్యధికంగా 3.9 మిలియన్ యూనిట్లు కాగా, గృహ, కమర్షియల్ అవసరాలకు 2.3 మిలియన్ యూనిట్లు వినియోగిస్తున్నారు. జిల్లాలో 3.85 లక్షల ఎకరాల్లో వివిధ పంటలను సాగు చేస్తున్నారు. ఇందులో అత్యధికంగా 2.61 లక్షల ఎకరాల్లో వరి పంట సాగవుతున్నది. ప్రస్తుతం పొట్ట దశలో ఉండడంతో నీరు అధికంగా పెట్టాల్సిన తరుణంలో పంపుసెట్లు నిరంతరం నడుస్తున్నాయి. దీంతో విద్యుత్ వాడకం పెరిగింది. కామారెడ్డి జిల్లాలో 1.70 లక్షల కనెక్షన్లు ఉన్నాయి. 132 సబ్‌స్టేషన్ల పరిధిల్లో 29,470 ట్రాన్స్‌ఫార్మర్లపై లోడ్ పడుతుండడంతో అవి కాలిపోతున్నాయి. వ్యవసాయానికి మార్చి నెల చివరి నెల కావడంతో విద్యుత్ వినియోగం మరింత పెరిగే అవకాశం ఉన్నదని విద్యుత్ శాఖ అధికారులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో ముందస్తు చర్యల్లో భాగంగా ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేసి, వాటి పనితీరును పరిశీలిస్తున్నారు.

**రికార్డు స్థాయిలో పంటల సాగు...**

ఉమ్మడి జిల్లాలో యాసంగి పంటల సాగు భారీగా పెరిగింది. నిజామాబాద్ జిల్లాలో వరి పంట 4.90 లక్షల ఎకరాల్లో సాగైనట్లు అధికారులు చెబుతున్నారు. మక్క కూడా 32 వేల ఎకరాల్లో, ఇతర పంటలు కూడా ఎక్కువ విస్తీర్ణంలో సాగులో ఉన్నట్లు పేర్కొంటున్నారు. అయితే, జిల్లాలో బోర్లపై ఎక్కువగా ఆధారపడి వ్యవసాయం చేస్తున్నారు. దీంతో విద్యుత్ వినియోగం విపరీతంగా పెరిగింది

**విద్యుత్ వినియోగం పెరిగింది**

గతేడాది అధిక వర్షాలు కురవడంతో భూగర్భ జలాలు పెరిగాయి. దీంతో విద్యుత్ వినియోగం కూడా పెరిగింది. ఈ నెలలోనే అత్యధికంగా కరెంట్ వాడకం పెరిగే అవకాశం ఉన్నది. ఏప్రిల్ నుంచి వ్యవసాయ విద్యుత్ వినియోగం కొంత తగ్గే అవకాశం ఉన్నది.

# ఆటో గ్యాస్.. బ్లాక్ దందా

**నగరంలో బెంబేలెత్తిస్తున్న పెట్రోల్, గ్యాస్ బంక్‌లు**
**రూ.63 ధర.. వందకు పైగా వసూలు**
**ఇష్టానుసారంగా బంక్ నిర్వాహకుల తీరు**
**కృత్రిమ ఇంధన కొరతసృష్టించి.. నో స్టాక్ బోర్డులు**
**కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు**



నగరంలో వాహన ఎల్‌పీజీ గ్యాస్ ధరలు ఒక్కసారిగా ఆకాశాన్నంటాయి. యుద్ధ ప్రభావంతో ఇరాన్ దిగుమతులు నిలిచిపోయాయి. అయితే ఇప్పటి వరకు గ్యాస్ కొరత లేనప్పటికీ పెట్రోల్, డీజిల్, గ్యాస్ బంక్‌లు కృత్రిమంగా కొరత సృష్టిస్తున్నాయి. ప్రభుత్వం ఇంధన వినియోగంపై సరైన చర్యలు తీసుకోకపోవడంతో బంక్ నిర్వాహకులు ఇష్టానుసారంగా రెట్టింపు ధరలు వసూలు చేస్తున్నారు. ఇప్పటి వరకు ఎల్‌పీజీ ధర రూ.63 ఉండగా ఇప్పుడు 101 వరకు వసూలు చేస్తున్నారు. అదేంటని అడిగితే తమను ఎవరూ అడిగేవారు లేరంటూ ఎదురుదాడికి దిగుతున్నారని ఆటో డ్రైవర్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గ్యాస్ సరఫరా ఆగిపోతుందని బంక్ యాజమాన్యాలు బెంబేలెత్తిస్తుండటంతో ఆటో వాలాలు అవసరానికి మించి గ్యాస్ ఫిల్ చేయిస్తున్నారు. దీంతో బుధవారం నగరవ్యాప్తంగా గ్యాస్ బంక్‌ల వద్ద ఆటోల భారీ క్యూ కొనసాగింది.

సిటీలో బంక్ నిర్వాహకులు కృత్రిమ ఇంధన కొరత సృష్టించడంలో భాగంగానే చాలా ఎల్‌పీజీ, సీఎన్‌జీ బంక్‌ల వద్ద నో స్టాక్ బోర్డు పెట్టారని ఆటో డ్రైవర్లు వాపోయారు. నో స్టాక్ బోర్డులను చూసిన వాహనదారులు హైరానా చెంది వాళ్లడిగినంత ధర చెల్లిస్తారని బ్లాక్ మార్కెట్‌కు తెరలేపారు. ఒక్కసారిగా రూ.30 నుంచి 40 రూపాయలు పెంచడంపై ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం బంక్ మోసాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సికింద్రాబాద్, దిల్‌షుక్‌నగర్, అమీర్‌పేట్, సనత్‌నగర్, ఎల్బీనగర్, మెహిదీపట్నం బంక్‌ల వద్ద ఆటోలు ఎల్‌పీజీ, సీఎన్‌జీ కోసం భారీగా క్యూ అయ్యాయి. కాగా, గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో 460 పైగా పెట్రోల్ బంకులు ఉండగా, అందులో 95 స్టేషన్లలో గ్యాస్ పంపులు అందుబాటులో ఉన్నాయి. మరో 35 కేంద్రాల్లో నేచురల్ గ్యాస్ కేంద్రాలు కొనసాగుతున్నాయి. మూడు ప్రధాన ఆయిల్ కంపెనీలకు చెందిన బంకులతో పాటు టోటల్, రిలయన్స్ బంకులు సైతం ఉన్నాయి.తెలంగాణ వార్తలు

**నెరవేరని రేవంత్ సర్కార్ హామీ**

రేవంత్ సర్కార్ ఆటోవాలాలకు ఏడాదికి రూ. 12 వేలు ఇస్తానన్న హామీ ఇప్పటికీ నెరవేరలేదు. దీంతో ఆటో డ్రైవర్లు మానసికంగా కుంగిపోతున్నారు. 200 మందికిపైగా ఆత్మహత్యలు చేసుకున్నారు. తమ సంక్షేమం కోసం ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమిస్తున్నారు. ఇలాంటి తరుణంలో మళ్లీ వారు కోలుకోలేని విధంగా ఇంధన ధరలు పెరగడంపై విస్మయం వ్యక్తం చేస్తున్నారు. పెట్రోల్, డీజిల్ ధరలు భరించలేమని చాలా మంది గ్యాస్ బండ్లు నడుపుకుంటున్నారు. పెట్రోల్, డీజిల్ కంటే సీఎన్ జీ, ఆటో గ్యాస్ తో నడిచే వాహనాలు మైలేజీ అధికంగా ఇస్తుండటమే కారణం. పెట్రోల్, డీజిల్ లీటర్ కు 15 నుంచి 20 కిలో మీటర్ల వరకు మైలేజీ ఇస్తే సీఎన్ జీ, ఆటో గ్యాస్, ఎల్పీజీ కిలో ఒకంటికి 22 నుంచి 28 కిలో మీటర్ల వరకు మైలేజీ వస్తుంది. ప్రస్తుతం మారెట్ లో పెట్రోల్, డీజిల్ బంకులతో పాటు ఆటో గ్యాస్, సీఎన్ జీ, లిక్విడ్ గ్యాస్ కేంద్రాలు వేర్వేరుగా ఉన్నాయి.

**రవాణా శాఖ మంత్రి రాజీనామా చేయాలి**

కాంగ్రెస్ ప్రభుత్వం గ్యాస్ ధరలను అదుపు చేయకుండా చోద్యం చూస్తున్నది. రవాణా శాఖ మంత్రి రాజీనామా చేయాలి. ఉచిత బస్సుతో గిరాకీ లేక మైలేజీ ఎక్కువగా వస్తున్నదని బండ్లను నడుపుకొంటుంటే వాటి ధరలను సైతం రూ. 30 వరకు పెంచారు. యథేచ్ఛగా బంక్‌లు అక్రమాలకు పాల్పడితే కనీసం ప్రభుత్వం చర్యలు తీసుకోవడం లేదు. ఆటోడ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలని మంత్రిని చాలా సార్లు కలిసినా.. ఫలితం లేదు. ప్రభుత్వ జీవో లేకుండా వసూలు చేస్తున్న ఆయిల్ కంపెనీలపై చర్యలు తీసుకోవాలి.